

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

ఆదివారం 04-10-2026 పేజీలు : 16


## సంచార లోక్ అదాలత్ వాహనాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హాజరైన కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మెగ్వాల్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వి.మోహన, జస్టిస్ అలోక్ అరాదే, జస్టిస్ ఆర్.మహదేవన్, జస్టిస్ విక్రమ్ నాథ్.

తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సంచార లోక్ అదాలత్– ఉచిత న్యాయసేవలు.

# పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ముఠా గుట్టురట్టు

భూపాలపల్లి: అక్టోబర్ 3, (విజన్ ఆంధ్ర ) : పేదలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా సేకరించి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ సంపత్‌రావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. డీఎస్పీ సంపత్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాపై పోలీసులు నిఘా పెట్టి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ప్రధాన నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా అక్రమ రవాణాకు సంబంధించిన పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో మొత్తం 14 మంది నిందితులు ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు డీఎస్పీ వెల్లడించారు. ప్రధాన నిందితుడిగా మోటం శ్రీనివాస్ (32)ను గుర్తించినట్లు తెలిపారు. అతనితో పాటు మరికొందరు ఈ అక్రమ రవాణాలో భాగస్వాములుగా ఉన్నట్లు వివరించారు. భూపాలపల్లి పరిసర ప్రాంతాల్లో 10 నుంచి 15 మంది ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని వారి ద్వారా పీడీఎస్ బియ్యాన్ని సేకరిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. సేకరించిన బియ్యాన్ని వాహనాల ద్వారా ఇతర ప్రాంతాల్లోని రైస్ మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు. క్వింటాల్‌కు రూ. 12 నుంచి రూ. 28 వరకు

ఏజెంట్ల ద్వారా సేకరించిన పీడీఎస్ బియ్యాన్ని క్వింటాల్‌కు సుమారు





రూ. 12 చొప్పున కొనుగోలు చేసి, అనంతరం రైస్ మిల్లులకు తరలించి క్వింటాల్‌కు రూ. 25 నుంచి రూ. 28 వరకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ వ్యవహారంలో మధ్యవర్తులు, ఏజెంట్లకు కమిషన్లు చెల్లిస్తున్నట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు. నిందితుల ఫోన్ కాల్స్, బిల్లులు, ఇతర ఆధారాలను పరిశీలిస్తూ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ సంపత్‌రావు వెల్లడించారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్‌పై ఆరోపణలు అవాస్తవం

- రెవెన్యూ రికార్డులు తారుమారు చేయలేదు
- అభ్యంతరాలుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి: బాధితులు ఖలీల్ సిద్ధిక్
- కోర్టు ఆదేశాలతోనే సేల్‌డీడ్ నమోదు
- అభ్యంతరాలుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి
- అధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు బాధాకరం

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 3 (విజన్ ఆంధ్ర ): రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నందివనపర్తి గ్రామంలోని సర్వే నెంబర్ 361 లోని 8ఎకరాల 29 గుంటల భూమి రిజిస్ట్రేషన్ వ్యవహారంలో



4 పేజీలో...

## జీవోల అమలు ఏదీ?

- సర్కార్ వైఖరిపై ఆర్ఎంపీల సమరభేరి!
- డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

దిలావర్‌పూర్ :అక్టోబర్ 03:విజన్ ఆంధ్ర : గ్రామీణ ప్రాంత ప్రజల ప్రాణాలు కాపాడుతున్న ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యల పట్ల పాలకులు అనుసరిస్తున్న తీరుపై దిలావర్‌పూర్ మండల ఆర్ఎంపీ/ పీఎంపీ అసోసియేషన్ నాయకులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ తక్షణమే శిక్షణనిచ్చి, అధికారికంగా గుర్తింపు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రాజేష్ కు వినతిపత్రాన్ని అందజేశారు.

5 పేజీలో...



## కెసిఆర్ మళ్లీ సీఎం కావాలని పాదయాత్ర

- మంథని పాదయాత్రికులను సత్కరించిన వంటేరు
- కాంగ్రెస్ పాలన తెలంగాణ ప్రజలకు శాపం
- గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



## సింగరేణి లాభాల్లో 40 శాతం వాటా ఇవ్వాలి





5 పేజీలో...



## సమాజ సేవలో పాత్రికేయుల పాత్ర అభినందనీయం

**- ఆర్య వైశ్య మహాసభ నాయకులు కాసం నవీన్ కుమార్**

**- వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు సన్మానం..**

కుకునూరుపల్లి, అక్టోబర్ 03,విజన్ ఆంధ్ర : మండల కేంద్రంలో వాసవి క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షులు కాసం నవీన్ కుమార్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి, సమస్యల పరిష్కారంలో పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కపుల్స్ కుకునూరుపల్లి అధ్యక్షులు పాండురంగం, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య మహాసభ కుకునూరుపల్లి అధ్యక్షులు గంగిశెట్టి పాండురంగం, నంగునూరు నాగరాజు, గంగిశెట్టి బాలయ్య, శ్రీనివాస్, నాగమల్లి సత్యం, గంగిశెట్టి రాజ్ కుమార్, కుడితల సంతోష్, కొడతాల చంద్రశేఖర్, కొమురవెల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో టిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

**- బడుగు, బలహీన వర్గాల కోసం శ్రమిస్తున్న పార్టీ టిఆర్ఎస్**

**- గజ్వేల్ ఇన్‌చార్జ్ కొట్టాల యాదగిరి**

గజ్వేల్, 03 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో తెలంగాణ రక్షణ సేన పార్టీ గజ్వేల్ ఇన్‌చార్జ్ కొట్టాల యాదగిరి ఆధ్వర్యంలో వర్గల్ మండలానికి చెందిన వివిధ పార్టీల యువకులు పెద్ద ఎత్తున తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. చేరిన యువకులకు కొట్టాల యాదగిరి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొట్టాల యాదగిరి మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలబడాలనే ఏకైక లక్ష్యంతో కల్వకుంట్ల కవిత ఏర్పాటు చేసిన తెలంగాణ రక్షణ సేన పార్టీ వైపు ప్రజలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నారని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి మరియు హక్కులకు అండగా నిలిచే ఏకైక పార్టీ తెలంగాణ రక్షణ సేన అని ఆయన స్పష్టం చేశారు. రాబోయే జెడ్పిటిసి , ఎంపిటిసి ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేన బలమైన అభ్యర్థులను పోటీకి దించుతుందని వెల్లడించారు. పార్టీ సిద్ధాంతాలను, కల్వకుంట్ల కవిత ఆశయాలను గడపగడపకూ



తీసుకుపోవడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎడ్ల నర్సింలు, గజ్వేల్ మండలం ఎస్.సి. సెల్ విభాగం అధ్యక్షులు లింగని రాజు, తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరిన వారు ప్రశాంత్, నందు, కే బాను, ఎస్ భాను, ఎస్ భాను, చింటూ, లక్కీ, హర్ష, వేణు, రాము, అఖిల్, వినీల్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి వేడుకల్లో పచ్చదనం సందేశం!

**- లాల్‌బహదూర్ శాస్త్రి స్టేడియంలో ఘనంగా మహాత్మాగాంధీ 157వ జయంతి వేడుకలు**

**- హెచ్ఎండీఏ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి ఐదేసి మొక్కల ఉచిత పంపిణీ**

**- ఒక్కరోజే 10 వేల మొక్కలు.. ఈ ఏడాది ఇప్పటివరకు 25 వేల మొక్కలు అందజేత**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర): గాంధీ జయంతిని పురస్కరించుకుని లాల్‌బహదూర్ శాస్త్రి స్టేడియంలో మహాత్మాగాంధీ 157వ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఆయా శాఖలు తమ కార్యకలాపాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, పథకాలను స్టాళ్ల ద్వారా వివరించాయి.

మొక్కల పంపిణీకి విశేష స్పందన

పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపునకు ప్రాధాన్యం ఇస్తూ హెచ్ఎండీఏ, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనత్‌నగర్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టేడియానికి వచ్చిన సందర్శకులకు ఇంటి వద్ద పెంచుకునేందుకు వీలైన మొక్కలను ఐదేసి చొప్పున ఉచితంగా అందజేశారు. ఒక్కరోజే సుమారు 10 వేల మొక్కలను పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ ఏడాది 25 వేల మొక్కలు

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ హైదరాబాద్ డిస్ట్రిక్ట్-డి పర్యావరణ పరిరక్షణ చైర్మన్ మాట్లాడుతూ.. హెచ్ఎండీఏ సహకారంతో పర్యావరణ



పరిరక్షణ, పచ్చదనం పెంపునకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు 25 వేల మొక్కలను ప్రజలకు ఉచితంగా అందించినట్లు పేర్కొన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు.

గాంధీ స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణ

అహింస, స్వచ్ఛత, ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చిన మహాత్మాగాంధీ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. మొక్కల పంపిణీతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల స్టాళ్లను సందర్శకులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఏ మేనేజర్ శ్రీ సుందర్, వెంకటరెడ్డి, సీతారామయ్య, రాములు తదితర హెచ్ఎండీఏ అధికారులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు కాంగ్రెస్ పాలనపై విసిగిపోయారు

**- తెలంగాణలో రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే - కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**

**- బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప**

గజ్వేల్, 03 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ప్రకటించి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో మహిళా ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కెసిఆర్ తెలంగాణను సాధించి పాలన అందించారని కొనియాడారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు మేనమామ కానుకగా 1,00,116 రూపాయల ఆర్థిక సాయాన్ని అందిస్తూ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 12.71 లక్షల కుటుంబాలకు 11,130 కోట్ల రూపాయలు అందించిన ఘనత



కెసిఆర్‌దేనని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ, కాళేశ్వరం, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల ద్వారా తాగు, సాగు నీటి తిప్పలు తీర్చారని, కెసిఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, పింఛన్లు, రైతుబంధు, ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలతో అన్ని వర్గాలను ఆదుకున్నారని గుర్తుచేశారు. అబద్ధాల హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలు, రైతులను తీవ్రంగా మోసం చేసిందని మండిపడ్డారు. తులం బంగారం, 2,500 మహాలక్ష్మి సాయం, 4,000 పింఛన్, విద్యార్థినులకు స్కూటీల హామీలను నీరుగార్చారని విమర్శించారు. కాంగ్రెస్ పాలన ప్రజలకు శాపంగా మారిందని, ఆరు గ్యారెంటీలు, 42 హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. ప్రజలు కాంగ్రెస్ పాలనపై విసిగిపోయారని, రాబోయేది మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గంగిశెట్టి చందనా రవీందర్, వైస్ చైర్పర్సన్ పద్మాబాయి నర్సింగరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, తెలంగాణ రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, కౌన్సిలర్లు బొగ్గుల స్వప్న సురేష్, కామిని మురళి, మామిడి శ్రీధర్, కోట బాబు, మన్నే రూపా వెంకటేష్, కప్పు మమతా పోచయ్య, నాయకులు గుంటుకు రాజు, మార్కంటి కనకయ్య, అహ్మద్, స్వామి చారి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన, డిబేట్ పోటీల్లో కిష్టాపూర్ విద్యార్థుల ప్రతిభ

- డిబెట్ పోటీల్లో రెండో స్థానం, 27 వేల నగదు బహుమతి
- వ్యాసరచన పోటీల్లో మూడవ స్థానం, 27 వేల నగదు బహుమతి




జన్నారం, అక్టోబర్ 03 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర స్థా యి వ్యాసరచన, డెబిట్ పోటీల్లో జన్నారం మండ లంలోని కిష్టాపూర్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కన బరిచి రాష్ట్ర స్థాయి రెండో, మూడో స్థానాలలో బ హుమతులను సాధించడం తోపాటు 54 వేల నగ దు బహుమతి సాధించినట్లు శనివారం రోజున పా ఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా రాజన్న తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్ర భుత్వ,జిల్లా పరిషత్, మోడల్ స్కూల్స్ మరియు ఇతర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆంగ్లంపై ప ట్టు సాధించి అంతర్జాతీయ స్థాయిలో కమ్యూనికే షన్ స్కిల్స్ పైన ప్రగతి సాధించాలనే సంకల్పంతో వారధి ఫౌండేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్, రా ష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వ హిస్తున్న రాష్ట్ర స్థాయి వ్యాసరచన, డిబేట్ పోటీల లో పాఠశాలకు చెందిన కొత్తపెల్లి త్రివేద, మెండే నందిని, సిలివేరి స్పూజ్ఞశ్రీ లు డెబిట్ పోటీల్లో రాష్ట్ర స్థాయి ద్వితీయ స్థానాన్ని సాధించి 27 వేల నగదు బహుమతి సాధించారని తెలిపారు. అదేవిధంగా వ్యాసరచన పోటీలలో ఆకుల అనన్య, చెటుపల్లి మోక్షశ్రీ, ధనాలకోట లాస్యలు రాష్ట్ర స్థాయి తృతీ య స్థానం సాధించి 27 వేల రూపాయల నగదు బహుమతి సాధించారని తెలిపారు. ఈ సందర్భం గా గైడ్ టీచర్స్ దాముక కమలాకర్, ఎదులపురం గోవర్ధన చారి, ప్రకాష్ బానోత్ గార్లతోపాటు రాష్ట్ర స్థాయి సాధించిన విద్యార్థినులను, ఉ పాధ్యాయ బృందాన్నీ జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రయ్య , పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా రాజన్న, గ్రామ సర్పంచ్ వాసాల నరేష్ , మండల విద్యాధి కారి రాజేందర్, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్ మంగ అభినందనలు తెలిపారు.

# లక్ష్మీనగర్‌కు నాలుగు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు!

- విద్యుత్ సరఫరా సమస్యకు పరిష్కారం.. ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్
- ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల బలోపేతం
- దుండిగల్ సర్కిల్ అభివృద్ధికి మరిన్ని నిధులు: ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3 (విజన్ ఆంధ్ర): సీఎంసీ దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్ లక్ష్మీనగర్ కాలనీ వాసుల విద్యుత్ అవసరాలను తీర్చేందుకు నాలుగు నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలకు పరిష్కారం చూపే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ ట్రాన్స్‌ఫార్మర్లను బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ శనివారం ప్రారంభించారు. మాజీ కౌన్సిలర్ మురళీ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ.. ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు ఉ పయోగపడుతుందని అన్నారు. విద్యుత్ మౌలిక వసతులు మెరుగుపడటంతో కాలనీ ప్రజలకు సరఫరా సమస్యలు తగ్గే అవకాశం ఉందన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంతో పాటు దుండిగల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలో గత 12 ఏళ్లుగా కోట్లాది రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రానున్న రోజుల్లోనూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు



మరింత కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ ప్రసూన, పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, సర్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు సురేందర్‌రెడ్డి, ధర్మారెడ్డి, కాలనీ వాసులు తిరుపతిరెడ్డి, దిలీప్, సూరిబాబు, శ్రీనివాస్‌రెడ్డి, చారి తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ విభాగం వైస్ చైర్మన్‌గా మహమ్మద్ ఉస్మాన్

- నూతన బాధ్యతలపై కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉస్మాన్
- శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3 (విజన్ ఆంధ్ర): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మైనారిటీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్‌గా మహమ్మద్ ఉస్మాన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన బాచుపల్లిలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ ఉస్మాన్‌ను హన్మంత్ రెడ్డి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. మైనారిటీ వర్గాల సంక్షేమం, పార్టీ బలోపేతం



కోసం నూతన బాధ్యతల్లో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, డీసీసీ మైనారిటీ డిపార్ట్‌మెంట్ జనరల్ సెక్రటరీ సయ్యద్ షఫీ, సీనియర్ నాయకులు సంపంగి వెంకటేష్, పాషా భాయ్, సయ్యద్ ఆరిఫ్, ఎండీ నసీర్, ఎండీ అజీమ్, ఎండీ సల్మాన్ తదితర మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని ఇచ్చిన బాల్కొండ డబల్ బెడ్ రూముల బాధితతులు

- బాల్కొండ డబల్ బెడ్ రూముల బాధితతులు
- ఎంపిక జాబితాను రద్దు చేయాలనీ కోరిన ప్రజలు

ఆర్మూర్ (బాల్కొండ)-నిజామాబాదు జిల్లా) అక్టోబర్ 03- బాల్కొండ లో డబల్ బెడ్ రూముల బాధితతులు సబ్ కలెక్టర్ ఆర్మూర్ కు వినతి పత్రాన్ని ఇచ్చి గత నెల 30 అర్ధరాత్రి ఎంపిక చేసిన లబ్ది దారుల్లో వ్యసాయ భూములు ఒక్కొక్కరికి 2ఇల్లు కూడా ఉన్నాయని, శనివారం రోజు ఆర్మూర్ కు నిజామాబాదు అడిషనల్ కలెక్టర్ రావడం తో అడిషనల్ కలెక్టర్ సమక్షంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని ఇస్తూ ప్రజా పాలనలో దరఖాస్తూ చేసుకున్న మా పేర్లకు ఆన్లైన్ నంబర్ లేవనే సాకుతో గత నెల 30 రాత్రి గ్రామ పంచాయతీ లో కూర్చుండి లబ్ది దారుల జాబితాను ఎలా తైయారు చేసారని ఆరోపిస్తూ ఎంపిక చేసిన జాభితాను రద్దు చెయ్యాలని వినతి పత్రాన్ని ఇచ్చారు.తెలంగాణ ప్రభుత్వశ్రీ ప్రజా పాలన, గ్రామ సభలు ఏర్పాటు చేయగ డబల్ బెడ్ రూముల కోసం దరఖాస్తుల నమోదు చేసిన రిజిస్టర్లు కనపడ కుండా పోవడమే కాదు బాల్కొండ లో డబల్ బెడ్ రూముల పంపిణిలో జరిగిన అవక తవకల పై విచారణ చేస్తే జరిగిన అవక తవకలు బయట పెడతామని నిజామాబాదు జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ ప్రదీప్ కుమార్, నర్సింగ్ రావు, కార్యదర్శి దా, పవన్ కుమార్ వినతి పత్రాలు సమర్పించారు.ఎంపిక చేసిన లబ్ది దారుల్లో వ్యవసాయ భూములతో పాటు ఒక్కొక్కరికి 2ఇల్లు కూడా ఉన్నాయని వివరించారు స్థానిక సర్పంచ్ తో పాటు సభ్యులు గ్రామ పంచాయతీ లో కూర్చుండి జాబితానే మల్లి రాత్రి 10 గంటలకు ఎంపిక ఎలా చేసారని వారు ప్రశ్నించారు.ఇది ఇలా ఉండగా గత నెల 30 న రాత్రి 8:00 లకే లక్కీ డ్రా ప్రారంభం వేదికకు




ముందే (63) మంది లబ్ది దారులతో పాటు లబ్ది దారుల పేర్లను సిఫారుసు చేసిన రాజకీయ నాయకులు రావడం విశేషం.2వ విడుత డబుల్ బెడ్ రూము అనర్హుల జాబిత మరియు ఆన్లైన్ నంబర్లు ఉన్న వారి (99) మంది లబ్ది దారుల పేర్లు మండల అభివృద్ధి అధికారి ద్వారా తహసిల్దార్ బాల్కొండ గారికి అంద జేశారు జాబితా లో క్రమ సంఖ్య (01) నుండి(54) ఇంటి నుంబర్ లు ఉండగా క్రమ సంఖ్య (01) నుండి (55)నుండి (99) వర్కకు ఇంటి నెంబర్లు ఎందుకు చూపలేదని ప్రజల ఆరోపణలు ఉన్నాయి. ఆన్లైన్ వ్యవ హారంలో అనర్హుల జబితాలో ఆన్లైన్ నెంబర్ లేకుండానే సీరియల్ నెంబర్ 1 నుండి 407 వరకు ఇంటి నెంబర్లు ఉన్నాయ.కానీ 408 నుండి 987 ఆన్లైన్ నుంబర్లు ఇచ్చి, ఇంటి నెంబర్లు ఇవ్వలేదని,ప్రజా పాలనలో దరఖాస్తూ చెసు కున్న అభ్యర్థులకు ఆన్లైన్ లో నమోదు కాకుండా చేయడం ఇదేశీ లాజిక్కో అర్థం కావడం లేదని వారు ప్రశ్నించారు.డబల్ బెడ్ రూమ్ ల ఎంపికల్లో ఆర్థికంగా, వ్యవ సాయ భూములు,ఇల్లు ఉ న్న వారికే ఇచ్చుకున్నారని పైగా ముస్లిం మైనారి టీలు బి. సి. ల కోటలో ఇల్లు రాగ మల్లి ముస్లిం మైనారిటీల కోటలోనే కూడా డబల్ బెడ్ రూములు ఇచ్చుకున్నారని ప్రజలఆరోపణ .మరో విచిత్రం ఏమంటే ఆర్మూర్ నుండి 3 నెలల క్రితం వచ్చిన వారికి, ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ లో పనిచేసే వారికి, వ్యవసాయ భూములు,ఇల్లతో పాటు ఆర్థికంగా బాగున్నా వాళ్లు,మరో ఇద్దరూ విలేకరుల బశీదుత్వం వాళ్లకు ప్రైవేట్ ప్రాక్టీస్ డాక్టర్ కుటుంబీకులకు అన్ని రాజ కీయా నాయకుల రక్త సంబంధికులకు డబల్ బెడ్ రూము ఎలా వచ్చిందోనని దీనిపై సబ్ కలెక్టర్ స్థాయి ముందు విచారణ చెయ్యాలని వినతి పత్రంలో కోరారు.

# రిజిస్ట్రేషన్‌పై ఆరోపణలు అవాస్తవం

- రెవెన్యూ రికార్డులు తారుమారు చేయలేదు
- అభ్యంతరాలుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి: బాధితులు ఖలీల్ సిద్ధిక్
- కోర్టు ఆదేశాలతోనే సేల్‌డీడ్ నమోదు
- అభ్యంతరాలుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి
- అధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు బాధాకరం

న్యాయస్థానాల ఆదేశాల మేరకే సంబంధిత భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని స్పష్టం చేశారు. నందివనపర్తి గ్రామంలోని సర్వే నంబర్ 361/ఊ, ఖాతా నంబర్ 155లో ఉన్న 5 ఎకరాల 11 గుంటల భూమికి సంబంధించి ఓఎస్ నంబర్ 547/2021 కేసులో ఇబ్రహీంపట్నం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు 2022 జూలై 26న విక్రయ పత్రం అమలు చేయాలని తీర్పు ఇచ్చిందని తెలిపారు. అనంతరం పిటిషనర్ దాఖలు చేసిన ఈపీ నంబర్ 18/2023 ప్రక్రియలో భాగంగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జారీ చేసిన డిస్ నంబర్లు 167/2025, 168/2025 లేఖల ఆధారంగా కోర్టు రికార్డు అసిస్టెంట్ ద్వారా సేల్‌డీడ్ నమోదుకు ప్రతిపాదన వచ్చినట్లు వివరించారు. ఈ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో దాఖలైన రిట్ పిటిషన్ నంబర్ 35037/2025లో 2025 నవంబర్ 19న న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందన్నారు. కోర్టు నిర్దేశించిన నిబంధనలు, స్లాట్ బుకింగ్ ఆధారంగానే రిజిస్ట్రేషన్ అధికారి సదరు సేల్‌డీడ్‌ను నమోదు చేసి విడుదల చేశారని పేర్కొన్నారు. ఈ మొత్తం ప్రక్రియలో తహసీల్దార్ లేదా రెవెన్యూ సిబ్బంది ఎలాంటి రికార్డులను తారుమారు చేయలేదని స్పష్టం చేశారు.

**కోర్టును ఆశ్రయించాలి....**

వాస్తవాలను పూర్తిగా పరిశీలించకుండానే రెవెన్యూ అధికారులపై ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం బాధాకరమని వారు అన్నారు. రిజిస్ట్రేషన్‌పై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని సూచించారు. కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు పనిచేయడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు.

**కొనుగోలుదారుల వాదన...**

నందివనపర్తి గ్రామంలోని సర్వే నంబర్ 361/ఊలోని 5 ఎకరాల 11 గుంటల భూమిని తాము కొనుగోలు చేసినప్పటికీ విక్రేత రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో కోర్టును ఆశ్రయించామని మహమ్మద్ హైమద్, ఎండి ఖలీల్ సిద్ధిక్ తెలిపారు. కోర్టు పలుమార్లు రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశించినప్పటికీ విక్రేత స్పందించకపోవడంతో న్యాయస్థానం ఆదేశాల మేరకే రిజిస్ట్రేషన్ జరిగిందని చెప్పారు. రిజిస్ట్రేషన్ అనంతరం సదరు భూమిని మరో వ్యక్తికి విక్రయించినట్లు తెలిపారు. కోర్టు తీర్పుతో విభేదిస్తున్న విక్రేత కుటుంబ సభ్యులు అధికారులపై, భూయజమానులపై పోలీసులకు ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. కోర్టు ఆదేశాల మేరకే తహసీల్దార్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేశారని, అధికారులపై తీసుకోవాల్సిన చర్యల విషయంలో న్యాయస్థానమే తగిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

# విలాసాగర్‌లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

కాటారం డివిజన్ ప్రతినిధి, అక్టోబర్ 3 (విజన్ ఆంధ్ర): కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని విలాసాగర్ గ్రామం, ఎంజేపీ బాలుర హాస్టల్‌లో శనివారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మౌనిక ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ శిబిరంలో ప్రజలు, విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. ఇళ్ల చుట్టూ నీటి నిల్వలు లేకుండా చూడాలని, గుంతల్లో నీరు నిల్వ ఉంటే వెంటనే పూడ్చివేయాలని తెలిపారు. పాత టైర్లు, కొబ్బరి బోండాలు, ఖాళీ సీసాలు, బాటిళ్లు, ఇతర పనికిరాని సామగ్రిలో నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని, జ్వరం వచ్చిన వెంటనే ఆశా కార్యకర్తలు లేదా ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొని, ప్రజలు ఈ వైద్య సేవలను



సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ సుమన్, సర్పంచ్ కందికొండ రాజయ్య, మహిళా హెల్త్ సూపర్వైజర్ సరళ, మహిళా హెల్త్ అసిస్టెంట్ రజిని, ఆరోగ్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# అంగడిపేట ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా అన్నదానం

- అన్ని దానాల్లోకెల్లా అన్నదానమే అత్యంత శ్రేష్ఠమైనది
- మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి. రాజమౌళి, ఎన్.సి. సంతోష్

గజ్వేల్, 03 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పరిధిలోని అంగడిపేట ఆంజనేయస్వామి దేవాలయం వద్ద శనివారం పితృపక్షాల సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.సి. సంతోష్ మాట్లాడుతూ అన్నదానం అన్ని దానాల్లోకెల్లా అత్యంత శ్రేష్ఠమైన మహాదానం అని వారు పేర్కొన్నారు. పితృపక్షాల సందర్భంగా ప్రతిరోజూ క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను వారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరు సత్యనారాయణ, ఇటిక్యాల మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పితృపక్షాల రోజుల్లో దాతల సహకారంతో నిత్యం అన్నదానం





ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ పవిత్ర దినాల్లో అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పితృదేవతలకు మోక్షం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయని వివరించారు. ఈ రోజు మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి కుటుంబ సభ్యుల ఉదారత్వంతో, వారి పూర్తి సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి అయిత సత్యనారాయణ, అత్తెల్లి లక్ష్మయ్య, దొంతుల సత్యనారాయణ, మల్యాల భద్రయ్య, ఉప్పల కృష్ణమూర్తి, దూబకుంట ప్రభాకర్, కాశీనాథ్, కైలాస ప్రశాంత్, ఉమేష్, గందె సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ టెండర్ రద్దుచేసి మళ్లీ రీ టెండర్ నిర్వహించాలి?

## హుస్నాబాద్ పట్టణ ప్రజలు ప్రతిపక్షాల డిమాండ్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 3 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా నిర్వహించే బతుకమ్మ టెండర్లలో అవకతవకలు, అవినీతి జరిగాయని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు, పట్టణ ప్రజలు పాలక వర్గాన్ని జిల్లా అధికారులను కోరుతున్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రతి ఏడు బతుకమ్మ పండుగకుఎల్లమ్మ చెరువు కట్టపై నిర్వహించే బతుకమ్మ వేడుకలకు టెండర్లు నిర్వహిస్తారు. ఈ సంవత్సరం నిర్వహించిన టెండర్లలో అవినీతి అవకత జరిగాయని ప్రతిపక్షాలు ప్రజలు ఆరోపిస్తున్నారు. బతుకమ్మ వేడుకలు నిర్వహించేందుకు 15 లక్షలతో మున్సిపల్ అధికారులు టెండర్లు పిలిచారు. దీంతో పట్టణంలోని నలుగురు కాంట్రాక్టర్లు టెండర్లు వేశారు. నాలుగు టెండర్లను ఎక్కువ కోడు ఎవరు వేస్తే వారికి టెండర్ ఇవ్వాలి కానీ అవేమి పట్టించుకోకుండా నిబంధనలను తుంగలో తొక్కేసి



మున్సిపల్ అధికారులు ఇష్టారాజ్యంగా తక్కువ టెండర్ వేసిన కాంట్రాక్టర్ కి అప్పగించారని ఆరోపణలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. దీంట్లో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లే ముఖ్య పాత్ర పోషించినట్లు బహిరంగంగా విమర్శలు ఉన్నాయి. వాస్తవానికి ఇంత మొత్తం టెండర్ లో సగం డబ్బులు కూడా బతుకమ్మ వేడుకలకు ఖర్చు చేయరని మొత్తం డబ్బులు కాజేయడానికి ప్రయత్నిస్తున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. దీంతో పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో టెండర్ వేసిన కాంట్రాక్టర్లను విత్ డ్రా చేసుకునేటట్లు ఒత్తిడి తీసుకువచ్చినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. చెరువు కట్టమీద బతుకమ్మ వేడుకలకు లైట్లు డీజే మంచినీటి సౌకర్యం కల్పించడానికి ఇన్ని లక్షల టెండర్ అవసరమా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దసరా రోజున నిర్వహించే రాంలీలా కార్యక్రమం నిర్వహించడానికి ప్రత్యేక బడ్జెట్ ఉంటుందని అంటున్నారు. ఇంత పెద్ద బడ్జెట్ సాధారణ బడ్జెట్ నుంచి కేటాయిస్తారని ప్రజలు వన్నుల రూపంలో చెల్లించిన డబ్బులను కాజేస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి సదర్ టెండర్ పై విచారణ జరుపాలని, రీ టెండర్ నిర్వహించాలని వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు ప్రజలు కోరుతున్నారు.



# కార్మికులకు రూ.4 వేల చేయూత పెన్షన్ ఇవ్వాలి

→ అక్టోబర్ 6న ఛలో భైంసా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

→ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే. రాజన్న

భైంసా : అక్టోబర్ 03 : విజన్ ఆంధ్ర : బీడీ కార్మికులు, ప్యాకర్లు, షేకర్లు, టేకేదార్లకు నెలకు రూ.4 వేల చేయూత పెన్షన్ అందించాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 6న నిర్వహించనున్న ఛలో భైంసా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) జిల్లా కార్యదర్శి కే. రాజన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ముధోల్‌లోని చార్‌బాయి బీడీ పరిశ్రమలో యూనియన్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ 30--40 ఏళ్లుగా బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు సరైన భద్రత లేదన్నారు. కార్మికులు, ప్యాకర్లు, షేకర్లు, టేకేదార్లందరికీ నెలకు రూ.4 వేల చేయూత పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. అక్టోబర్ 6న భైంసాలో జరిగే కార్యక్రమానికి బీడీ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు మీ. బక్కన్న, ఉపాధ్యక్షుడు ఆర్. రామలక్ష్మణ్, జిల్లా నాయకురాలు వి. గోదావరి, టేకేదార్లు, ప్యాకర్లు, షేకర్లు పాల్గొన్నారు.

# జీవోల అమలు ఏదీ?..

- సర్కార్ వైఖరిపై ఆర్ఎంపీల సమరభేరి!
- డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

దిలావర్‌పూర్ :అక్టోబర్ 03:విజన్ ఆంధ్ర : గ్రామీణ ప్రాంత ప్రజల ప్రాణాలు కాపాడుతున్న ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యల పట్ల పాలకులు అనుసరిస్తున్న తీరుపై దిలావర్‌పూర్ మండల ఆర్ఎంపీ/పీఎంపీ అసోసియేషన్ నాయకులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ తక్షణమే శిక్షణనిచ్చి, అధికారికంగా గుర్తింపు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రాజేష్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అరకొరగా ఉన్న పల్లెల్లో, అర్ధరాత్రి వేళల్లో సైతం ప్రాథమిక చికిత్స అందిస్తూ తమ జీవితాలను పణంగా పెడుతున్నామని స్పష్టం చేశారు. 2009లో జారీ చేసిన జీవో (+.నా. చీశీ. 1273/429) ప్రకారం శిక్షణ ఇచ్చి గుర్తింపు ఇస్తామన్న హామీ ఇప్పటికీ నెరవేరకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని నిలదీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాలయాపన చొరవను పక్కనపెట్టి, అర్హులైన ఆర్ఎంపీ, పీఎంపీలకు తక్షణమే శిక్షణనిచ్చి గుర్తింపు ఇవ్వాలని, లేని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తమ వినతిని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూడాలని డిప్యూటీ తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శివశరణ్, కార్యదర్శి ధనంజయ్, ఉపాధ్యక్షులు వెంక గారి భూమయ్య, కన్న సాయన్న, రవి, సంయుక్త కార్యదర్శి లు ప్రభాకర్, భీమేష్, సాయినాథ్, సురేందర్ రెడ్డి, సభ్యులు మురళి, సబ్జల్ అలీ, రమణారెడ్డి. అశోక్, మోహన్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు,

# గ్రామాల్లో పనులు సకాలంలో, సమర్థవంతంగా పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్ : గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాలను సకాలంలో, సమర్థవంతంగా పూర్తి చేసేలా నిరంతరం పర్యవేక్షించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు.

శనివారం పీూణూలు, పీూలు,ౡూలు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు (ౡూలు), ఫీల్డ్ అసిస్టెంట్లతో అదనపు కలెక్టర్ వెబెక్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కొనసాగుతున్న వివిధ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. పన్నుల వసూలు, హాజరు, ఙూ= యాప్, పారిశుధ్య పనులు, ఇంటింటికీ చెత్త సేకరణ, జజ చార్జీలు, పీూఔూ సిబ్బంది జీతాలు, గ్రామసభలు, పౌర సేవలు, డ్రై డే, ఫాగింగ్, ట్యాంకుల శుభ్రత, రికార్డుల నిర్వహణ, పింఛన్లు, కూలీల సమీకరణ, మస్టర్ జనరేషన్, మొక్కల పెంపకం, ఈూ ూౡూ, పీూల తనిఖీలు తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇంటింటికీ చెత్త సేకరణ సక్రమంగా జరిగేలా చూడాలని సూచించారు. డ్రై డే, ఫాగింగ్, నీటి ట్యాంకుల శుభ్రత వంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు. పన్నుల వసూలు, పౌర సేవలు, పింఛన్లకు సంబంధించిన పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.

వీబీజీ రామ్–జీ (ఎదీ+ =ూవీ–+) పనులకు అవసరమైన కూలీలను సమీకరించడం, మస్టర్ జనరేషన్, మొక్కల పెంపకం తదితర పనుల్లో



పురోగతి సాధించాలని అన్నారు. గ్రామసభలు, ఈూ ూౡూ, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించి పనులను గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ స్పష్టం చేశారు.

# తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్.

మహబూబ్‌నగర్ : మిషన్ భగీరథ ద్వారా జిల్లాలో తాగునీటి సరఫరా పరిస్థితిపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ శనివారం సంబంధిత అధికారులతో కలెక్టర్ కార్యాలయం తన ఛాంబర్ నుండి వెబెక్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో మిషన్ భగీరథ డీఈలు, ఈఈలు, ఏఈలతో జిల్లాలో తాగునీటి సరఫరా, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి చేపడుతున్న చర్యలపై అదనపు కలెక్టర్ సమీక్షించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని పరిశీలించి, ప్రజలకు సురక్షితమైన తాగునీరు క్రమం తప్పకుండా అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాలో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని, పైప్‌లైన్లు, నీటి సరఫరా వ్యవస్థలో తలెత్తే సాంకేతిక సమస్యలను సత్వరమే గుర్తించి పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

# సింగరేణి లాభాల్లో 40 శాతం వాటా ఇవ్వాలి

## బెల్లంపల్లి ఏరియా జీఎంకు టీఎన్‌టీయూసీ వినతి

బెల్లంపల్లి అక్టోబర్ 3 విజన్ ఆంధ్ర: సింగరేణి సంస్థ వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి కార్మికులకు 40 శాతం లాభాల వాటా చెల్లించాలని టీఎన్‌టీయూసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం బెల్లంపల్లి ఏరియా కైరిగూడ ఓపెన్‌కాస్ట్ జీఎంకు టీఎన్‌టీయూసీ నాయకులు వినతిపత్రం అందజేశారు.

2025--26 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి 60 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 58 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించిందని తెలిపారు. ఆర్థిక సంవత్సరం ముగిసి నెలలు గడుస్తున్నా వాస్తవ లాభాలను ప్రకటించకపోవడంపై కార్మికులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.

దీపావళికి ముందు అందించే పీఎల్ఆర్ బోనస్‌ను రూ.1.15 లక్షలకు పెంచాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కూడా పర్మినెంట్ కార్మికులతో సమానంగా లాభాల వాటా చెల్లించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, పనిముట్ల కొరతను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అలాగే నాలుగు లేబర్ కోడ్ల రద్దు, సొంత ఇంటి పథకం, రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంపు, సీఎంపీఆర్ఎస్‌లో అధికారులతో సమానంగా



కార్మికులకు రూ.25 లక్షలు చెల్లించడం వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.



## ఎన్ ఇ హెచ్ ఎస్ స్కీం పకడ్బందీగా అమలు అవుతుంది

**- టీఎన్జీవో కేంద్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్**

**-కృతజ్ఞతలు తెలిపిన టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు**

మంచిర్యాల టౌన్ అక్టోబర్ 3 (విజన్ ఆంధ్ర) అనారోగ్య సమస్యలతో మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ లో ఎన్ఈహెచ్ఎస్ స్కీం లో చికిత్స పొందుతున్న మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ అక్కల స్వప్న ను పరామర్శించిన టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ టిఎన్జీవో మంచిర్యాల జిల్లా కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న అక్కల స్వప్న అనారోగ్య సమస్యలతో మెడికవర్ హాస్పిటల్, కరీంనగర్ లో ఎన్ఇహెచ్ఎస్ లో చికిత్స పొందుతున్న వారిని టీఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్ పరామర్శించి ఉద్యోగుల కు సంబంధించిన ఎన్ఇహెచ్ఎస్ సక్రమంగా పనిచేస్తుందా లేదా అనే విషయంపై ఇన్స్పెక్షన్ చేశారు. దీనికి గాను స్వప్న మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ లో ఎన్ఈహెచ్ఎస్ 100% సమర్ధవంతంగా అమలవుతుందని తెలిపారు . టి ఎన్ జి ఓ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ వెంట టీఎన్జీవో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయ ఉద్యోగి సీనియర్ అసిస్టెంట్ స్వప్న ను కేంద్ర సంఘం అధ్యక్షులు శ్రీమారం జగదీశ్వర్ పరామర్శించినందుకు మంచిర్యాల జిల్లా కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. మరియు మంచిర్యాల జిల్లాలోని ఉద్యోగులందరూ ఎన్ ఈ హెచ్ ఎస్ స్కీం లో కరీంనగర్ మేడికవర్ మరియు రేనే హాస్పిటల్ లో 100% పనిచేస్తున్నాయని కాబట్టి అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

మహబూబ్‌నగర్ : ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన గృహాలు అందేలా చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను సూచించారు.

శనివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (గ్రాణ--ఎశీబంఅఅస్త్ర), డిప్యూటీ ఇంజనీర్లు (ఙజులు), ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (జుజులు), అసిస్టెంట్ ఇంజనీర్లు (ూజులు)తో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇప్పటికే గ్రౌండింగ్ అయిన ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని దశల వారీగా సమీక్షించారు. బేస్‌మెంట్, గోడలు, స్లాబ్ తదితర దశల్లో ఉన్న నిర్మాణ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు పూర్తయిన దశలకు అనుగుణంగా లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

మంజూరైనప్పటికీ ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభం కాని ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పనులు ప్రారంభం కాకపోవడానికి గల కారణాలను క్షేత్రస్థాయిలో గుర్తించి, స్థల సమస్యలు, లబ్ధిదారుల ఇబ్బందులు, ఇసుక, నిర్మాణ సామగ్రి లభ్యత వంటి అంశాలను పరిష్కరించి పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఙజులు, జుజులు, ూజులు క్షేత్రస్థాయిలో తరచుగా పర్యటించి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడాలని, నిర్మాణ పనులు ప్రారంభించి వేగవంతం చేసేలా వారిని ప్రోత్సహించాలని అన్నారు. నిర్ణయించిన లక్ష్యాల మేరకు గ్రౌండింగ్ పనులను గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత నమూనా ప్రకారం నాణ్యతతో జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని, నిర్మాణ పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అధికారులను సూచించారు.

సమీక్షా సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి, ఙజులు, జుజులు, ూజులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సకాలంలో నాణ్యమైన యూనిఫాంలు విద్యార్థులకు అందించాలి

మహబూబ్‌నగర్ : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే యూనిఫాంల కుట్టుపనిని నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, విద్యార్థులందరికీ సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు.

శనివారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (ఙ=ఞూ) నర్సింహులు, అదనపు ఙ=ఞూ, మండల విద్యాశాఖ అధికారులు (వీజూలు), అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు (ూావీలు), కమ్యూనిటీ కోఆర్డినేటర్లు (జజలు)తో యూనిఫాంల కుట్టుపని పురోగతిపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మండలాల వారీగా, పాఠశాలల వారీగా కేటాయించిన యూనిఫాంలు, ఇప్పటివరకు కుట్టినవి, పాఠశాలలకు సరఫరా చేసిన యూనిఫాంల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న పనులు, వస్త్రం లభ్యత, విద్యాశాఖతో పాటు యూనిఫాంల కుట్టుపని నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాల మధ్య సమన్వయంపై సమీక్షించారు.



నిర్దేశిత కొలతలు, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా యూనిఫాంలను కుట్టించాలని, కుట్టుపని మరియు పంపిణీలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యాశాఖ, సెర్ప్/మెప్మా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు.

యూనిఫాంల కుట్టుపని, సరఫరా, పంపిణీ పురోగతిని ప్రతిరోజూ పర్యవేక్షించి, వివరాలను క్రమం తప్పకుండా సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

సమీక్షా సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, విద్యాశాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపాల్టీల్లో అభివృద్ధి, పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలి

## అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్ : మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు, జడ్చర్ల, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల పరిధిలో వివిధ అభివృద్ధి, పారిశుద్ధ్య పనుల పురోగతిపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ శనివారం అధికారులతో సమీక్షించారు.

కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నుంచి వెబెక్స్ ద్వారా మున్సిపల్ కమిషనర్లు, వార్డు అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇంజినీరింగ్, రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు జిల్లాలోని మున్సిపాల్టీల్లో చేపడుతున్న అభివృద్ధి, పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలనీ అన్నారు. ముఖ్యంగా పన్నుల సేకరణ, ఆదాయ వనరులు విభాగంలో ఆస్తి పన్ను వసూళ్లు, ట్రేడ్ లైసెన్సులు, దుకాణాల అద్దెలు, ట్యాప్ కలెక్షన్స్ యాక్షన్ ప్లాన్‌పై తదితర విషయాల



గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పట్టణాభివృద్ధి, ఇంజినీరింగ్ విభాగంలో భవన నిర్మాణ అనుమతులు, అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇళ్లు, లైవ్ ఆథెంటికేషన్ అంశాల పురోగతిని పై కూడా అదనపు కలెక్టర్ అధికారులతో సమీక్షించి వాటిని వేగవంతం చేయాలని సూచించారు.

పారిశుద్ధ్యం, పర్యావరణంకు సంబంధించి పారిశుద్ధ్య పనులు, పారిశుద్ధ్య కార్మికుల హాజరు, మొక్కల పెంపకం, ప్రజా సేవలులో ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, ప్రతిరోజూ ఇంటింటికీ తాగునీటి సరఫరా పరిస్థితిని పై కూడా అదనపు కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని, పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో మహబూబ్ నగర్ మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, భూత్పూర్, దేవరకద్ర, జడ్చర్ల మున్సిపల్ కమిషనర్లు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కిచెన్ షెడ్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**-పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం**

**-కలెక్టర్ వెంట పాల్గొన్న జిల్లా ఎస్పీ నరసింహ..**



మునగాల అక్టోబర్03 (విజన్ ఆంధ్ర) పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు మరియు ఆరోగ్య సంక్షేమాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మునగాల లో 9.61కోట్లతో హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ భాగస్వామ్యంతో రూపుదిద్దుకుంటున్న ఈ సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా చేపడుతున్న కిచెన్ షెడ్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అధికారులను ఆదేశించారు. శనివారం ఎస్ఎంపేట రెవెన్యూ పరిధిలో కిచెన్ షెడ్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల పౌష్టికాహార అవసరాల కోసం ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతతో ఈ ప్రాజెక్టును చేపడుతోందని, పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్మాణ పనులకు ఎలాంటి అడ్డంకులు కలగకుండా రెవెన్యూ, పోలీస్ యంత్రాంగాలు పరస్పర సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ , తహశీల్దార్ సరిత,ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాన్సర్ రోగుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక చికిత్స సౌకర్యాలు

**యశోద ఆసుపత్రి క్లినికల్ డైరెక్టర్, మెడికల్ ఆంకాలజిస్ట్, హ్యూమటాలజిస్ట్ డాక్టర్ భరత్ ఎ. వస్వని**

నిజామాబాద్, అక్టోబర్03:( విజన్ ఆంధ్ర) : యశోద హాస్పిటల్‌లోని క్యాన్సర్ విభాగం రోగుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకమైన, సమగ్ర క్యాన్సర్ చికిత్సలను అందిస్తుందని యశోద ఆసుపత్రి క్లినికల్ డైరెక్టర్, మెడికల్ ఆంకాలజిస్ట్, హ్యూమటాలజిస్ట్ డాక్టర్ భరత్ ఎ. వస్వని అన్నారు . శనివారం జిల్లాకేంద్రంలోని యశోద సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధునిక పరీక్షల ద్వారా ప్రతి రోగికి సరైన చికిత్స ప్రణాళికను తయారు చేస్తామన్నారు. క్లిష్టమైన కేసులను వివిధ విభాగాల నిపుణులైన వైద్యులతో కలిసి చర్చించి, ఉత్తమ చికిత్సను నిర్ణయిస్తామన్నారు . కీమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, ఇమ్యూనోథెరపీ, కార్ –టీ సెల్ థెరపీ వంటి అనేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. క్యాన్సర్‌కు సంబంధించిన అత్యవసర పరిస్థితులను కూడా నిర్వహిస్తామని వెల్లడించారు . రోగుల సౌకర్యం కోసం డే–కేర్ కీమోథెరపీ సేవలు అందిస్తామని,




అవసరమైనప్పుడు రోబోటిక్ సర్జరీ, హిపేక్ వంటి ఆధునిక చికిత్సలు కూడా అందిస్తామన్నారు.. ఆధునిక సాంకేతికత, నిపుణులైన వైద్యుల సహకారంతో ప్రతి క్యాన్సర్ రోగికి సాధ్యమైనంత ఉత్తమమైన చికిత్స అందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ శ్రీరాం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ మళ్లీ సీఎం కావాలని పాదయాత్ర

**- మంథని పాదయాత్రికులను సత్కరించిన వంటేరు**

**- కాంగ్రెస్ పాలన తెలంగాణ ప్రజలకు శాపం**

**- గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి**

గజ్వేల్, 03 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ మంథని నియోజకవర్గం నుండి గజ్వేల్ వరకు పాదయాత్ర చేపట్టిన బెన్నీ పాల్, వెంకటేష్, కొండా వెంకటేష్‌లను గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అబద్ధాల పునాదుల మీద ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలతో కాలయాపన చేస్తూ, హామీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏ ఊరు, ఏ గడప చూసినా ప్రజలు మళ్లీ కెసిఆర్ పాలనను, ఎన్నికలను కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలన తెలంగాణ ప్రజలకు శాపంగా మారిందని, గోదావరి వరద జలాలు వృథాగా పోతున్నా, సక్రమంగా కరెంటు ఇవ్వక పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. విద్యార్థులు, మహిళలు, రైతులను మోసం చేస్తూ కాంగ్రెస్ నాయకులు కబ్జాలు, అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా డైవర్షన్ రాజకీయాలు స్వస్తి చెప్పి, ఇచ్చిన హామీలను నెరవేర్చి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు అహ్మద్, వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

# చౌటకూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా బోడపట్ల గణేష్ ముదిరాజ్ బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ఎంపిక

మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు నియామకం..

హర్షం వ్యక్తం చేస్తున్న ముదిరాజ్, బీసీ వర్గాల ప్రతినిధులు

చౌటకూర్ అక్టోబర్ 04 (విజన్ ఆంధ్ర):– చౌటకూర్ మండల కేంద్రంలో నూతనంగా మండల కాంగ్రెస్ పార్టీ బోడపట్ల గణేష్ అధ్యక్షుడిగా ముదిరాజ్ బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ఎంపిక కావడంతో ముదిరాజ్, బీసీ వర్గాల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు నూతన మండల అధ్యక్షుడి ఎంపిక జరగడం పట్ల బీసీ వర్గాల నుంచి సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ముదిరాజ్ బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ.. చౌటకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని బీసీ వర్గానికి చెందిన వ్యక్తికి కేటాయించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి మండల స్థాయిలో కీలక బాధ్యత అప్పగించడం తమ వర్గానికి ప్రాధాన్యత లభించినట్లుగా భావిస్తున్నామని తెలిపారు. మండలంలోని ముదిరాజ్, బీసీ వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నూతన అధ్యక్షుడిని వారు కోరారు. బీసీ వర్గాల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక ప్రాతినిధ్యానికి ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే నూతన మండల అధ్యక్షుడి ఎంపిక అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి వినతిపత్రం అందజేసినట్లు నాయకులు తెలిపారు. మండలంలోని బీసీ వర్గాల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి సహకరించాలని కోరినట్లు పేర్కొన్నారు. చౌటకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలను బీసీ వర్గానికి చెందిన వ్యక్తికి అప్పగించడం పట్ల ముదిరాజ్ సంఘం నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు



ముధోల్:03అక్టోబర్:విజన్ ఆంధ్ర. రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో 108 సిబ్బంది ఆస్పత్రికి తరలించారు. భైంసా పట్టణానికి చెందిన శంకర్ బీడీ కంపెనీ పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై ముధోల్ నుండి తానూర్ వైపు వెళ్తుండగా అకస్మాత్తుగా ఆవు రావడంతో కొమ్ము ఛాతికి తగలడంతో శంకర్ తీవ్ర గాయాలపాలయ్యారు. దీంతో స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించడంతో సిబ్బంది భీమ్ రావు, వెంకటేష్ ప్రథమ చికిత్సలు చేసి బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక బల్మూర్ గ్రామ కమిటీ ఎన్నిక

అచ్చంపేట అక్టోబర్ 3 (విజన్ ఆంధ్ర) : దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి ఇండియా) బల్మూర్ గ్రామ కమిటీ నీ శనివారం మండల కేంద్రమైన బల్మూర్ లో ఎన్నుకున్నారు గ్రామ కమిటీ అధ్యక్షులు రవికుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్వార్ ఉపాధ్యక్షులు హనుమంతరావు ప్రధాన కార్యదర్శిగా సుకుమార్ రెడ్డి గౌరవ అధ్యక్షులుగా నిరంజన్ గౌడ్ బల్మూరు గ్రామ మహిళా అధ్యక్షురాలుగా నిమ్మల చిన్నమ్మ వర్కింగ్ ప్రెసిడెంట్ గా శారద తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక అచ్చంపేట నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలీఈశ్వరయ్య నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జి రాజశేఖర్ మాట్లాడుతూ నవంబర్ నెలలో హైదరాబాదులో దివ్యాంగులతో నిర్వహించే లక్ష మందితో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ బహిరంగ సభకు అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు అదేవిధంగా దివ్యాంగులకు ప్రభుత్వం 6000 పెన్షన్



ప్రకటించడంతోపాటు మరో 15 వేల పింఛన్ ఇవ్వాలని ఆరు డిమాండ్ చేశారు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వికలాంగులకు ఇరవై ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బల్మూర్ మండల అధ్యక్షులు రామస్వామి మండల మహిళా అధ్యక్షురాలు రాధా సుధాకర్ మల్లయ్య సత్తెమ్మ మహేష్ లింగయ్య బాలయ్య సిద్దు లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# మందాపూర్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు

**- చట్టాలపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలి**

**- న్యాయమూర్తి ఏ.సుచరిత.. జూనియర్ సివిల్ జడ్జి కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ అల్లాదుర్గ్**

మందాపూర్ (అల్లాదుర్గం), అక్టోబర్ 03 (విజన్ ఆంధ్ర న్యూస్): సంగారెడ్డి జిల్లా అల్లాదుర్గం మండలం మందాపూర్ గ్రామంలో మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఎ. సుచరిత హాజరై మాట్లాడుతూ.... ప్రజలకు వివిధ చట్టాలు, న్యాయ సేవలపై అవగాహన కల్పిస్తూ, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు. 18 ఏళ్లు నిండకముందే బాలికలకు వివాహం చేయడం చట్టవిరుద్ధమని, బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పిల్లల విద్య విషయంలో ఆడ, మగ అనే వివక్ష చూపకుండా సమాన అవకాశాలు కల్పించాలని




అన్నారు. విద్య ద్వారా పిల్లలకు మెరుగైన భవిష్యత్తు అందించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు.
అలాగే ఆస్తి తగాదాలు, భూ వివాదాలు వంటి కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని వివరించారు. లోక్ అదాలత్ ద్వారా ఇరుపక్షాల సమ్మతితో వివాదాలను సులభంగా, తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రజలు చిన్న చిన్న వివాదాలను పెద్ద సమస్యలుగా మార్చుకోకుండా న్యాయ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.
మహిళల రక్షణ కోసం అమలులో ఉన్న వివిధ చట్టాలపై కూడా న్యాయమూర్తి సుచరిత ప్రజలకు వివరించారు. మహిళలు తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు, చట్టపరమైన సమస్యలు ఎదురైనప్పుడు న్యాయ సహాయం పొందేందుకు ముందుకు రావాలని సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన వారు, న్యాయ సహాయం అవసరమైన వారు ఉచిత న్యాయ సహాయం పొందే అవకాశం ఉందని తెలిపారు.
గ్రామీణ ప్రాంత ప్రజలు తమ హక్కులు, బాధ్యతలు, చట్టపరమైన అంశాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా అనేక సమస్యలను ముందుగానే నివారించుకోవచ్చని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమ్య భూంరెడ్డి, ఉప సర్పంచ్ ఎం.కృష్ణ, విలేజ్ సెక్రటరీ రాములు, 5వ వార్డు సభ్యుడు కె. భాస్కర్, మాజీ ఎంపీటీసీ దుర్గయ్య, మాజీ ఉప సర్పంచ్ లింగయ్య, అంగన్‌వాడీ టీచర్లు జయమ్మ, కళావతి, ఆశా వర్కర్ అరుణతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం

**- సాగు విధానం, నీటి లభ్యతపై రైతులతో**

**- వివరాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

అచ్చంపేట అక్టోబర్ 3 (విజన్ ఆంధ్ర) : ఆయిల్‌ఫామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా మెరుగైన ఆదాయాన్ని అందించే ప్రత్యామ్నాయ పంటగా ఉపయోగపడుతుందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు.
శనివారం అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం పోలిశెట్టిపల్లి గ్రామంలో రైతులు శ్యాంసుందర్ రెడ్డి, హనుమంత రెడ్డి తమ 8 ఎకరాల వ్యవసాయ భూమిలో ఆయిల్‌ఫామ్ సాగు కోసం తీసుకువచ్చిన 400 మొక్కలను ఏర్పాటు చేస్తున్న విధానాన్ని అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా తో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆయిల్‌ఫామ్ సాగుకు అవసరమైన నీటి లభ్యత, మొక్కలు నాటే విధానం, మొక్కల సంరక్షణకు తీసుకుంటున్న జాగ్రత్తలు, ఇప్పటివరకు అయిన వ్యయం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయిల్‌ఫామ్ సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.
అనంతరం పోలిశెట్టిపల్లి క్లస్టర్ రైతు వేదికలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ వీడియో కాన్ఫరెన్స్ లో



పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలపై జరిగిన కార్యక్రమాన్ని వీక్షించారు.
అనంతరం వీరాంరామాపల్లి గ్రామంలో సెంట్రల్ కిచెన్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు అవసరమైన కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల తోటల సాగు, పెంపకానికి అనువైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.
అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యంగా రాష్ట్రంలో సెంట్రల్ కిచెన్‌ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అవసరమైన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లను స్థానికంగా సాగు చేసి వినియోగించుకునే విధంగా ప్రణాళిక రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.
జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, అచ్చంపేట డివిజన్ వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.




# వార్డు సభ్యుల శిక్షణ తరగతులు పూర్తి..

## – శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు సర్టిఫికెట్ల అందజేత

కుకునూరుపల్లి, అక్టోబర్ 03,విజన్ ఆంధ్ర : మండల పరిధిలో వార్డు నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ తరగతులు విజయవంతంగా పూర్తి అయ్యాయని కుకునూరుపల్లి మండల ఎంపీడీఓ మహబూబ్ అలీ తెలిపారు. ఐదు రోజుల పాటు వార్డు సభ్యులకు గ్రామపంచాయతీ పాలన విధులు, బాధ్యతలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్టు పేర్కొన్నారు. శిక్షణలో వార్డు సభ్యులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అంశాలపై అవగాహన కల్పించినట్లు ఎంపీడీఓ తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యులు కీలక పాత్ర పోషించాలని ఎంపీడీఓ మహబూబ్ అలీ సూచించారు. శిక్షణ తరగతులను విజయవంతంగా పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు కార్యక్రమం ముగింపు సందర్భంగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న వార్డు సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ అధికారులు, సిబ్బంది, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సింగతి మల్లయ్య మృతికి నాతరి స్వామి సంతాపం

బెల్లంపల్లి, అక్టోబర్ 3 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సింగతి సత్యనారాయణ తండ్రి సింగతి మల్లయ్య (కీ.శే.) అనారోగ్యంతో మూడు రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి శనివారం ఆయన నివాసానికి వెళ్లి మల్లయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.

అనంతరం సింగతి సత్యనారాయణతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.



కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాకం కొమురయ్య, వార్డు మెంబర్ బొలిశెట్టి సుధాకర్, రంటెంకి హరికృష్ణ, భాకం అంజయ్య, సింగతి అర్జయ్య, అచ్చ సత్తయ్య, చింతం స్వామి, వార్డు మెంబర్ చిలుముల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కవ్వాల్ టైగర్ జోన్ లో నేచర్ వాక్ కార్యక్రమం

జన్నారం, అక్టోబర్ 03 (విజన్ ఆంధ్ర) : కవ్వాల్ టైగర్ జోన్ లో వన్యప్రాణి వారోత్సవాల సందర్భం గా శాతవాహన యూనివర్సిటీ విద్యార్థులతోకలసి నేచర్ వాక్ కార్యక్రమం నిర్వహించారు. వన్యప్రాణి వారోత్సవాలలో భాగంగా శనివారం రోజున కవ్వా ల్ టైగర్ జోన్ పరిధిలోని జన్నారం డివిజన్, ఇంద నపల్లి రేంజ్ అడవులలో ఫారెస్ట్ అధికారులు శాత వాహన యూనివర్సిటీ విద్యార్థులతో కలసి నేచర్ వాక్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ అధికారులు, సిబ్బంది అడవి లో నడుస్తూ వన్యప్రాణుల అడుగు జాడలు, పక్షు ల కిలకిలారావాలు, చెట్ల ప్రాముఖ్యతను పరిశీలించారు. విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణ, ప ర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం ఎఫ్ డిఓ రామ్మోహన్ మాట్లాడుతూ అడవుల ధ్వారా వాతావరణ సమతుల్యత కలు గుతుందని అడవిని, వన్యప్రాణులను కాపాడుకోవ డంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా



నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నా రు.

# ఎన్నికల బరిలో 'సేవ'ల రారాజు..

## రెడ్ క్రాస్ గెలుపుపై మాసం అనిల్ ధీమా!

ఆదిలాబాద్,అక్టోబర్ 03 విజన్ ఆంధ్ర : బోథ్ నియోజకవర్గంలో నిరుపేదలు, ప్రజల సేవ కోసమే తన జీవితాన్ని అంకితం చేస్తూ సుపరిచితులైన మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల బరిలో నిలిచారు. తన తల్లి స్వర్గీయ మాసం లక్ష్మి మరియు అన్న స్వర్గీయ మాసం కిరణ్ స్మారకార్థం సొసైటీని ఏర్పాటు చేసి ఆయన గత కొన్నేళ్లుగా చేస్తున్న నిరంతర సేవా కార్యక్రమాలే ఈ ఎన్నికల్లో ఆయన్ను గెలిపిస్తాయని స్థానికులు నమ్ముతున్నారు.

ఈ సొసైటీ ద్వారా ప్రజల కోసం ఎన్నో రక్తదాన శిబిరాలు నిర్వహించడంతో పాటు, బోథ్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల కొరకు మినరల్ వాటర్ సౌకర్యాన్ని కల్పించారు. నియోజకవర్గ వ్యాప్తంగా మెగా కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, సుమారు 300 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడంతో పాటు, మరో 100 మందికి సొసైటీ సొంత ఖర్చులతో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి వారికి చూపు ప్రసాదించారు.

ప్రజా రవాణా మరియు ప్రయాణీకుల సౌకర్యార్థం బోథ్ బస్టాండ్‌లో శాశ్వత మినరల్ వాటర్ ప్లాంట్, కూర్చోవడానికి బెంచీలను ఏర్పాటు చేశారు. మరీ ముఖ్యంగా, ప్రయాణంలో ఉన్న తల్లుల కోసం బస్టాండ్‌లోనే ప్రత్యేకంగా "బేబీ ఫీడింగ్ సెంటర్" (శిశువులకు పాలు పట్టే కేంద్రం) ఏర్పాటు చేసి పెద్ద మనసు చాటుకున్నారు. అలాగే ప్రతి వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలను నిర్వహిస్తున్నారు.

విద్యా రంగానికి చేయూతనిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, పెన్నులు, బ్యాగులతో పాటు స్కూల్ షూస్‌ను కూడా పంపిణీ చేసి అండగా నిలిచారు. యువతకు, నిరుద్యోగులకు ప్రోత్సాహం అందిస్తూ యువకులలో శారీరక దృఢత్వం కోసం '2కే రన్' (2ఖ =బఅ) నిర్వహించారు. పోలీస్ మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా టాలెంట్ టెస్టులు (పోటీ పరీక్షలు) నిర్వహించి ప్రతిభావంతులను ప్రోత్సహించారు. దీనికోసం ప్రత్యేకంగా 'మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ' కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేసి ప్రజలకు నిత్యం ఉచిత సేవలను అందిస్తున్నారు. రెడ్ క్రాస్ సొసైటీని మరింత బలోపేతం చేసి, ప్రజలకు మరింత విస్తృతంగా సేవలు




అందించడమే ధ్యేయంగా తాను ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు మాసం అనిల్ కుమార్ తెలిపారు. ఓటర్లందరూ తన సేవా దృక్పథాన్ని గుర్తించి, సీరియల్ నంబర్ (నూ చీశీ) 22 పై ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన తెలిపారు

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



## -- ఏసీడీపీఓ శోభారాణి

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 03, (విజన్ ఆంధ్ర) : పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని స్టేషన్ ఘన్‌పూర్ ఏసీడీపీఓ శోభారాణి అన్నారు. శనివారం మండలంలోని తాటికొండలో అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో శనివారం పోషణ్ మాసం పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించి, పోషణ్ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఏసీడీపీఓ శోభారాణి, సర్పంచ్ మారపాక సుజనా శ్రీనివాస్ మాట్లాడుతూ పౌష్టికాహారం ఆరోగ్యకరమైన కుటుంబానికి పునాది వంటిదన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రతిరోజూ తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహార వంటకాలను తయారు చేసి తల్లులు, పిల్లలకు అందించాలని సూచించారు. అంగన్వాడీ సేవలను గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ, ధనలక్ష్మి, సులోచన, లలిత, అరుణాదేవి, ఏఎన్ఎం నాగరాణి, ఆశా కార్యకర్తలు మాధవి, సబీనా, రజిత, జ్యోతి, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సమరభేరి గోడ పోస్టర్ ఆవిష్కరణ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 3 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అక్టోబర్ 9వ తేదీ రోజున జరిగే పటాన్ చెరువు సంబంధించిన బహిరంగ సభ గోడ పోస్టర్ ని పార్టీ నాయకులు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల రాజ్యాధికారం కోసం బిఎస్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రము శేఖర్ బహిరంగ సభ నిర్వహిస్తున్నారని, బీసీలకు రాజ్యాధికార కోసం, ఎస్సీ ఎస్టీల మైనారిటీలకు రాజ్యాధికారం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పెద్ద ఎత్తున బహుజనులు తరలిరావాలని కోరారు. కొంతమంది చేతిలో అధికారం ఉండటం వల్ల బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు చదువుకు ఉద్యోగాలకు దూరమై నిరుద్యోగులుగా ఉపాధి లేక తీవ్ర దుర్భర పరిస్థితి నెలకొన్నదన్నారు. ఈ కార్యక్రమములో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, అధ్యక్షులు వెల్పుల రాజు, మారపల్లి సుధాకర్, బోయిన్ బాబు, విక్రమ్, మొగిలి పాక శ్రీనివాస్, శ్రవణ్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.



# గజ్వేల్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే



గజ్వేల్, 03 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్‌లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం రోజున ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా చేరిన విద్యార్థినులకు ఘనంగా స్వాగత సభ (ఫ్రెషర్స్ డే) నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ "డిగ్రీ విద్య అనేది కేవలం చదువుకే పరిమితం కాదు. జీవితాన్ని అనుకున్న రీతిలో ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి ఇది ఒక సువర్ణ అవకాశం. విద్యార్థినులు తమ లక్ష్యాలకు అనుగుణంగా క్రమశిక్షణతో సాధన చేసి అనుకున్నది సాధించాలి" అని పిలుపునిచ్చారు. అంతేకాకుండా, ఈ మూడు సంవత్సరాల కాలాన్ని విద్యార్థులు తమ సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగించుకోవాలని, వారిని తీర్చిదిద్దడానికి పరిశోధనా మరియు బోధనా అనుభవం కలిగిన అధ్యాపక బృందం కళాశాలలో సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ కమలా క్రిస్టియానా మాట్లాడుతూ నూతన విద్యార్థులకు స్వాగతం పలకడం ఒక మంచి సంప్రదాయమని, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న సీనియర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాలలో అందుబాటులో ఉన్న క్రీడలు, గ్రంథాలయం,




ఎన్ఎస్ఎస్ వంటి సకల సౌకర్యాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని, పాఠ్యాంశాలతో పాటు సహ పాఠ్య కార్యక్రమాలలో కూడా చురుగ్గా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉమారాణి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ ఎంఎం లక్ష్మి, కళాశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ జయరాజు, డాక్టర్ శోభారాణి, ఇతర అధ్యాపకుల బృందం, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# బెల్లంపల్లి సబ్‌డివిజన్‌లో నాకాబందీ

## అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ముమ్మర తనిఖీలు.. సీఐ హనోక్

బెల్లంపల్లి, అక్టోబర్ 3 విజన్ ఆంధ్ర : శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా మంచిర్యాల జోన్ పరిధిలో పోలీసులు విస్తృత స్థాయిలో నాకాబంది నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ పర్యవేక్షణలో

బెల్లంపల్లి సీఐ హనోక్ ఆధ్వర్యంలో అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలీసులు నాకాబంది నిర్వహించారు. ఏకకాలంలో చేపట్టిన ఈ తనిఖీల్లో అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులను ఆపి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ తదితర పత్రాలను పరిశీలించారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి



సారించారు.

అలాగే గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, దొంగతనాలు, చైన్‌స్నాచింగ్ తదితర నేరాలను అరికట్టేందుకు అనుమానిత వ్యక్తులు, వాహనాల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం నాకాబందీ, వాహన తనిఖీలను నిరంతరం కొనసాగిస్తామని సీఐ హనోక్ తెలిపారు.

వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, పోలీసులకు సహకరించాలని సూచించారు.

ఈ తనిఖీలలో ఎస్ఐలు ఏఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు

# ముథోల్‌లో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం

ముథోల్, అక్టోబర్ 3 (విజన్ ఆంధ్ర): ముథోల్‌లోని శ్రీ పశుపతినాథ్ శివాలయ మండపంలో పోషణ అభియాన్‌లో భాగంగా పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆరోగ్యం, సమతుల్య ఆహారం, పోషకాహారం ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు. బాలల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సమతుల్య, పోషకాహారం ఎంతో అవసరమని నిర్వాహకులు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న పోషకాహార సేవలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. పోషకాహారాన్ని అలవాటుగా చేసుకోవడం ద్వారా



ఆరోగ్యకరమైన జీవనానికి బాటలు వేయవచ్చని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో రాజశ్రీ, యూడీసీ నల్ల విజయ్, ఉప సర్పంచ్ కోరి లావణ్య, మిషన్ శక్తి సభ్యులు, సూపర్‌వైజర్లు, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# మాడుగుల రాజ్ కుమార్‌కు అంతర్జాతీయ శాంతి ప్రతిభా పురస్కారం

## శాంతి, మానవతా సేవలకు గుర్తింపుగా అవార్డు

## డిప్యూటీ స్పీకర్ జాటోత్ రామచంద్రం నాయక్ చేతుల మీదుగా ప్రదానం

భీమదేవరపల్లి: జర్నలిస్టు, రచయిత మాడుగుల రాజ్‌కుమార్‌కు అంతర్జాతీయ శాంతి ప్రతిభా పురస్కారం--2026 లభించింది. శాంతి, మానవతా సేవలు, సామాజిక ప్రభావం, సుస్థిర అభివృద్ధి రంగాల్లో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

వంశీ ఈవెంట్స్ అండ్ మోర్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ శాంతి, ప్రతిభా పురస్కారాలు--2026 కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. అక్టోబర్ 2న హైదరాబాద్‌లోని కింగ్‌కోటి తిలక్‌రోడ్‌లో ఉన్న తెలంగాణ సారస్వత పరిషత్‌లో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ జాటోత్ రామచంద్రం నాయక్ చేతుల మీదుగా మాడుగుల రాజ్‌కుమార్ పురస్కారాన్ని అందుకున్నారు.

సమాజంలో సానుకూల మార్పు కోసం చేసిన కృషితో పాటు ప్రజల్లో స్ఫూర్తిని నింపే సేవలను గుర్తించి రాజ్‌కుమార్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ప్రశంసాపత్రంలో పేర్కొన్నారు.

మాడుగుల రాజ్‌కుమార్ తెలుగు సాహిత్యం, లింగ అధ్యయనాలతో




పాటు ఉపాధ్యాయ శిక్షణ, న్యాయ విద్యను అభ్యసించారు. జర్నలిజం, రచనా రంగాల్లో కొనసాగుతూ సామాజిక అంశాలపై తనదైన శైలిలో స్పందిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో మోర్డ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ అండేకర్ శ్రీనివాస్, నిర్వాహకుడు డాక్టర్ వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం మేడ్చల్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా ఎన్ రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శిగా ఎల్ సత్య ప్రసాద్


ఎన్.రాంరెడ్డి
అధ్యక్షుడు


ఎల్. సత్య ప్రసాద్
ప్రధాన కార్యదర్శి

ప్రధానోపాధ్యాయుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. సంఘం మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షుడిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘౌరంపేట ప్రధానోపాధ్యాయులు ఎన్. రాంరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడిపల్లి ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్య ప్రసాద్ లు ఎన్నికైయ్యారు. వారి తోపాటు రాష్ట్ర కౌన్సిలర్ గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలానగర్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్ అరుణ్ జ్యోతి,అలియాబాద్ ప్రధానోపాధ్యాయులు ఎల్ సి గోపాల్,జిల్లా కోశాధికారిగా కొర్రేముల్ ప్రధానోపాధ్యాయురాలు డి వరలక్ష్మి,గౌరవాధ్యక్షులుగా లాల్ గాడి మలక్పేట్ ప్రధానోపాధ్యాయులు ఎంవీఎస్ శ్రీనివాస ప్రభాకర్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాజగంగా రెడ్డి,ప్రధాన కార్యదర్శి గిరిధర్,కోశాధికారి తుకారం తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎం బైక్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు



కుకునూరుపల్లి, అక్టోబర్ 03,విజన్ ఆంధ్ర : డీసీఎం బైక్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన కుకునూరు పల్లి మండలం రాయవరం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం కుకునూర్ పల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ మసూద్ అలీ (42) పని నిమిత్తం జగదేవ్ పూర్ కి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో రాయవరం గ్రామం వద్ద డీసీఎం ఢీకొట్టడంతో బైక్ పైన ఉన్న మసూద్ కి తలకు తీవ్ర గాయలుకావడంతో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. మసూద్ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదు లోని గాంధీ ఆసుపత్రి కి తరలించారు. ప్రమాదం కి సంబందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ప్రమాద ఘటనపై కుకునూరుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గజ్వేల్‌లో రక్తదాన శిబిరం

గజ్వేల్, 03 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ పట్టణంలోని పీవీ నరసింహారావు బ్లడ్ బ్యాంక్ సెంటర్‌లో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. భారతీయ జనతా యువమోర్చా గజ్వేల్ అధ్యక్షుడు గడియారం రాజేశ్వర్ చారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 వసంతాలు పూర్తి చేసుకున్న వేళ సమాజానికి ఉపయోగపడేలా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. "రక్తదానం-ప్రాణదానం" అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో గజ్వేల్ బిజెపి సీనియర్ నేత యెల్లు రాంరెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, బిజెపి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, 4వ వార్డు కౌన్సిలర్ రోట్టేల శ్రీనివాస్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాల వేంకట్ రెడ్డి, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ కుమార్, జిల్లా ఎండోమెంట్ సెల్ కన్వీనర్ కాశమైన సందీప్ కుమార్, బిజెపి జిల్లా మహిళా




మోర్చా ప్రధాన కార్యదర్శి సిల్వేరి కుంకుమ రాణి, బిజెపి జిల్లా మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలుగా అలేటి సుమతి, బిజెపి జిల్లా మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు స్వరాజ్య లక్ష్మి, గజ్వేల్ పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంతురి మమత, ఐటీ సెల్ కన్వీనర్ సందిరి రాజు, చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షుడు వలన్దాస్ సత్యనారాయణ, బీజేవైఎం నాయకులు అభినాష్, టంగుటూరి బాబు, టంగుటూరి అనిల్ పాల్గొన్నారు.

# స్వచ్ఛ తెలంగాణ లక్ష్యాన్ని సాధించాలి

మందమర్రి, అక్టోబర్ 3 (విజన్ ఆంధ్ర) : పరిసరాల పరిశుభ్రతతోనే స్వచ్ఛ తెలంగాణ లక్ష్యాన్ని సాధించవచ్చని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ అన్నారు. శనివారం నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ 6 'స్వచ్ఛభారత్' కార్యక్రమంలో పాల్గొన్న జిఎం ఉద్యోగులను,కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. బొగ్గు గనుల పని ప్రదేశాలలో పరిశుభ్రమైన వాతావరణం ఉంటేనే ఉద్యోగుల పనితీరు, ఉత్పాదకత మెరుగవుతాయని జిఎం పేర్కొన్నారు. అనంతరం ఉద్యోగులతో కలిసి స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం లలిత్ ప్రసాద్,డిజియం పర్సనల్ అశోక్,ఎన్విరాన్మెంట్ అధికారి వెంకట్ రెడ్డి,సీనియర్ పిఓ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.




# తిలక్ వాకర్స్ సేవలు అభినందనీయం!

## -మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి

బెల్లంపల్లి అక్టోబర్ 3 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి అన్నారు. శుక్రవారం రాత్రి రాంజీ గోండు వద్ద నిర్వహించిన తిలక్ వాకర్స్ అసోసియేషన్ 4వ వార్షికోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి తో పాటు రూరల్ సీఐ హనూక్, టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, కౌన్సిలర్ కంకటి ప్రణిత, నాయకులు దావ రమేష్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తిలక్ వాకర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను ప్రధాన కార్యదర్శి కంటేవాడ నగేష్ వివరించారు.

అనంతరం ముఖ్య అతిథులను తిలక్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ




సందర్భంగా తిలక్ వాకర్స్ ఆధ్వర్యంలో నూతనంగా లిలి'అన్నపూర్ణ పథకం'లిలిను ప్రారంభించారు.

కార్యక్రమంలో పోలు శ్రీనివాస్ తిలక్ వాకర్స్ అధ్యక్షుడు రంగ రామన్న, కోశాధికారి కజ్జం రమేష్, వ్యవస్థాపక అధ్యక్షుడు రత్నం రాజన్న, సభ్యులు కోడి రమేష్, చేను రవి, పోలు శ్రీనివాస్, వెంకటరాజం, పాత భాస్కర్, రాజ్‌కుమార్, గంట శ్రీనివాస్, లింగయ్య, సత్తెయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటు నమోదు చేసుకోవాలి..

భూపాలపల్లి జిల్లా రేగొండ అక్టోబర్ 03( విజన్ ఆంధ్ర ) త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా రేగొండ మండల గ్రాడ్యుయేట్ ఓటర్ల ను ఓటు నమోదు చేసుకోవాలని బీ ఆర్ ఎస్ పార్టీ రేగొండ టౌన్ అధ్యక్షుడు కోలేపాక బిక్షపతి గ్రాడ్యుయేట్లను కోరారు.
ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు ప్రక్రియ 2026 సెప్టెంబర్ 28 న మొదలై,నవంబర్ 6వ 2026 తేదిన ముగుస్తుందని అన్నారు. 2023 నవంబర్ 1 కి ముందు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న వాళ్లు అర్హులని రేగొండ మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న గ్రాడ్యుయేషన్లను గుర్తించి ప్రతి ఒక్కరిని గ్రాడ్యుయేషన్ ఎన్నికల్లో పేరు నమోదు నమోదు చేసుకునేలా గ్రామ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని 2023 నవంబర్ 1 కి ముందు గ్రాడ్యుయేషన్ పూరచేసిన వాళ్ళు అరులని రేగొండమండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న గ్రాడ్యుయేట్‌లను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరినీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేయించేలా బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్రతి గ్యాస్ నమోదు కావాలి ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చకుండా నిరుద్యోగులకు



నెలకు 4000 నిరుద్యోగ భృతి రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు జాబ్ క్యాలెండర్ ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఇవ్వకుండా రాజీవ్ వికాస్ పథకం పేరుతో స్వయం ఉపాధి లోన్లు కూడా ఇవ్వకుండా దళిత యువతకు 12 లక్షల రూపాయలు 100% సబ్సిడీతో ఇస్తానని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా అన్ని వర్గాల నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటు కలిగిన గ్రాడ్యుయేట్ త్వరలో జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గ్రాడ్యుషన్ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేసి 420 హామీలు ఇచ్చిన నా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు అనే కర్రు తో వాతపెట్టాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను నమస్కరించి బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కార్మికుల పీఎఫ్ నిధుల దుర్వినియోగంపై దర్యాప్తు చేయాలి

### -ఎస్‌జీకేఎస్,ఏఐఎఫ్‌టీయూ




బెల్లంపల్లి అక్టోబర్ 3 విజన్ ఆంధ్ర: ధన్‌బాద్‌లోని బొగ్గు గని కార్మికుల భవిష్యనిధి సంస్థ (సీఎంపీఎఫ్ఓ)లో సుమారు రూ.3.64 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగినట్లు వచ్చిన వార్తలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని సింగరేణి గని కార్మిక సంఘం (ఎస్‌జీకేఎస్), శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఏఐఎఫ్‌టీయూ) డిమాండ్ చేశాయి.
కార్మికుల భవిష్యత్ భద్రత కోసం జమ చేసిన పీఎఫ్ నిధుల దుర్వినియోగాన్ని తీవ్రంగా పరిగణించాలని సంఘాల నాయకులు కోరారు. ఈ వ్యవహారంలో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వచ్చిన సమాచారంపై బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా బొగ్గు కార్మికుల పీఎఫ్, పెన్షన్ నిధులపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించి, భవిష్యత్‌లో అక్రమాలకు అవకాశం లేకుండా పటిష్ట పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌జీకేఎస్ రాష్ట్ర నాయకులు అంబలం మహేందర్, ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై పోలీసుల నాకాబందీ

### ఎస్ఐ ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు



జన్నారం, అక్టోబర్ 03 (విజన్ ఆంధ్ర) : జన్నారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై శనివారం మధ్యాహ్నం పోలీసులు నాకాబందీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్ ఆధ్వ ర్యంలో పలు వాహనాలను తనిఖీలు చేశారు. హె ల్మెట్ లేకుండా, పత్రాలు లేకుండా తిరుగుతున్న వా రిని గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చి జరిమానాలు విధిం చారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్క రు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలనిఅదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచి స్తూ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్త బజారు ఆంజనేయులు కుటుంబానికి అండగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్....

### బాధిత కుటుంబానికి ఐదు లక్షలు అందజేసిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి...

కొత్తకోట అక్టోబర్ 03 (విజన్ ఆంధ్ర) :దేవరకద్ర నియోజకవర్గం వనపర్తి జిల్లా కొత్తకోట మండలం రామనాథపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బజారు ఆంజనేయులు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మరణించారు.ఆంజనేయులు కుటుంబానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు.భార్య మనీషా, ఇద్దరు కూతుళ్లకు (కావ్యశ్రీ,కీర్తన) ఆర్థిక భరోసానిచ్చారు.ఐదు లక్షల రూపాయలను భార్య,తల్లికి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అందజేశారు.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కంటికి రెప్పలా కాపాడుకుంటారని తెలిపారు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయి,ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న భార్య,ఇద్దరు పిల్లలు భవిష్యత్తు కోసం ఐదు లక్షల రూపాయలు అందజేశామన్నారు.రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న సందర్భంలో ఆర్థిక సహాయం అందించామనీ.... అయినప్పటికీ అంజనెయులు గారిని కాపాడుకోలేక పోయామన్నారు. భవిష్యత్తు ఇద్దరు కూతుళ్ళ చదువులకు అన్ని విధాలుగా అండగా ఉ టాంటానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ .మాజీ సిడిసి చైర్మన్ చెన్నకేశవరెడ్డి. కౌన్సిలర్ అయ్యన్న. రమణంతపురం శ్రీనివాస్ రెడ్డి. ఆశన్న. తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

## ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 3 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో శనివారం రోజున విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేపీసీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక సమావేశం జరిగింది .ఈ సందర్భంగా భారత రాజ్యాంగంపై జరుగుతున్న దాడి, ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేస్తున్న విధానాలు హమారా ప్రసాద్ రాసిన కల్పిత నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,సర్ పేరుతో ఎన్నికల కమిషన్ చేస్తున్న అక్రమాల గురించి సమావేశం చర్చించారు. ఈ సమావేశంలో రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునే క్రమములో హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయిలో రాజ్యాంగ పరిరక్షణ చైతన్య సదస్సును నిర్వహించడానికి ఏడు మండలాలలో వేదిక కమిటీలను ఎన్నుకోవాలని సమావేశం తీర్మానించారు.అందులో భాగంగా




హుస్నాబాద్ మండల కమిటీని ఎన్నుకున్నారు ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ , సింగిల్ విండో మాజీ చైర్మన్ బొలిశెట్టి శివయ్య,కౌన్సిలర్లు గాదపాక రవీందర్, సావుల మంజుల, బత్తుల స్వరూప, జేపీసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి ,జెఎసి కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్, ద్యాగల సారయ్య, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చిత్తారి రవీందర్, హుస్నాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వద్దేపల్లి వెంకటరమణ ,హుస్నాబాద్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎండి అన్వర్ ,హుస్నాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెన్న రాజు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు జనగామ రాజ్ కుమార్, సిపిఐ నాయకులు కొయ్యడ కొమురయ్య, గూడ పద్మ, జంగ విజయ, జేపీసీ నాయకులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్ ,నాంపల్లి సమ్మయ్య, మెతుకు కొమరయ్య, టిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్రామిరెడ్డి, బండి పుష్ప, జన జాగృతి కళా సమితి అధ్యక్షులు ముక్కెర సంపత్ కుమార్, ఓయుజేఏసి వైస్ చైర్మన్ గంపల శ్రీనివాస్,జేపీసీ నాయకులు చెప్యాల ప్రకాష్, మార్క అనిల్ ,వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# శర వేగంగా కొనసాగుతున్న ఆలయ అభివృద్ధి పనులు..!

### అభివృద్ధి పనుల్లో కానరాని సీసీ కెమెరా నిఘ..!

### గతంలో గుప్తనిధులు దొరికిన ఆనవాళ్లు..!

మహాదేవపూర్ అక్టోబర్ 03 (విజన్ ఆంధ్ర ): దక్షిణ కాశీగా ప్రసిద్ధిచెందిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరా ఆలయ అభివృద్ధి పనులు శరవేగముగా కొనసాగుతున్నాయి. ఆర్ అండ్ బి నుండి మంజూరు అయినా 198 కోట్లు నిధులతో వచ్చే గోదావరి పుష్కరాల లోపు ఆలయ పనులను పూర్తి కావాలనె సంకల్పంతో సంబంధిత అధికారులు శ్రమిస్తున్నట్టు స్థానికుల నుండి తెలుస్తుంది కాలేశ్వరం ఆలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి నుండి198 నిదులను మంజూరు చేసింది ఇటీవల ఆలయ అభివృద్ధి పర్యవేక్షణ కోసం వచ్చిన ఐటీ మంత్రి కూడా నాణ్యతలో ఎలాంటి లోటు రావద్దని గోదావరి పుష్కరాలు లోపు పనులు సంపూర్తిగా పూర్తి కావాలని ఆదేశం జారీ చేశారు అదే ఆదేశాల అనుసారంగా ఆర్ అండ్ బి అధికారుల ఆధ్వర్యంలో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇదే విధంగా ఆలయ అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి రాబోయే గోదావరి పుష్కరాల్లోపు పూర్తి అయితాయని భక్తులు విశ్వసిస్తున్నారు. విజయ గణపతి ఆలయ పునాది పనులు పూర్తి కావస్తున్నాయి ఆలయ పడమర భాగంలోని పునాది



పనులు అదేవిధంగా దక్షిణంలోని సరస్వతి ఆలయ పునాది పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి. పునః నిర్మాణం లో భాగంగా రాజగోపురం ప్రాకారం. ఆగ్నేయ భాగంలోని క్యూలైన్ మండపని తొలగించారు

**అభివృద్ధి పనుల్లో కానరాని సీసీ కెమెరా నిఘ..!**

తిరువనంతపురం (త్రివేంద్రం) అనంతపద్మస్వామి దేవాలయం లోని నేలమాలికల్లో ప్రాచీన నిధులు 100 కోట్లు విలువైనటువంటి వజ్రవైఢూర్యాలు బంగారం ఆభరణాలు లభించినట్లుగానే కాలేశ్వర దేవాలయంలో కూడా లభిస్తాయి అని పలువురు ఆరోపిస్తున్నారు. కాకతీయులు చోళులు పరిపాలనలో శ్రీ కాళేశ్వర క్షేత్రం ప్రాముఖ్యత పొందీందని ఆలయానికి సంబంధించిన ఆనాటి శిలా శాసనాలు కూడా గత ఆలయ పునః నిర్మాణం లో కాల గర్భంలో కలిసిపోయాయని గ్రామంలోని స్థానికులు అంటూ ఉంటారు ఆలయ తవ్వకాల్లో సీసీ కెమెరా నిఘాను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు స్థానికులు భక్తులు సంబంధిత అధికారులను కోరుతున్నారు

**గతంలో గుప్తనిధులు దొరికిన ఆనవాళ్లు..!**

గతంలో యాగశాలలో నిర్మాణం కోసం తవ్వినప్పుడు బంగారు ఆభరణాలు అమ్మవారి కత్తి ధనస్సు బాణాలు కిరీటాలు అమ్మవారి ఆభరణాలు లభించినట్లు స్థానిక మాధ్యమాలలో వచ్చింది, పనిచేసిన వాళ్లు పంచుకున్నట్లు స్థానిక పేపర్లో కూడా రావడంతో అది పోలీసులు కేసు నమోదు చేసి చెన్నూరు ప్రాంతపు పోలీసుల ద్వారా దర్యాప్తు కూడా జరిగింది. ఈ సంఘటన డి.ఎస్.పి దాకా వెళ్ళింది కొంతకాలం దర్యాప్తు పేరుతో సద్దుమణిగిపోయిందని స్థానికులు చెపుతున్నారు ఈ యొక్క ఆలయం కాకతీయ చోళులు కాలం నాటిది , తవ్వకాల్లో గుప్త నిధులు బయటపడే అవకాశం ఉంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు కాబట్టి ఆలయం చుట్టుపక్కల సీసీ కెమెరా నిఘాతో తవ్వకాలు జరపాలని సంబంధిత అధికారులను స్థానికులు కోరుతున్నారు..

## 15 మందికి జైలు శిక్ష, 1.05 లక్షల జరిమానా

**- గజ్వేల్ ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ**




గజ్వేల్, 03 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఘటనలపై సిద్దిపేట జిల్లా గజ్వేల్ ట్రాఫిక్ పోలీసులు నమోదు చేసిన కేసులను గజ్వేల్ ప్రధాన ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు విచారించి పరిష్కరించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ తెలిపారు. 24 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 15 మందికి 1 రోజు నుండి 5 రోజుల వరకు జైలు శిక్ష ఖరారైంది. మిగిలిన 9 కేసుల్లో ఒక్కొక్కరికి 10,000 చొప్పున మొత్తం 90,000 జరిమానా విధించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన 3 కేసుల్లో ఒక్కొక్కరికి 5,000 చొప్పున మొత్తం 15,000 జరిమానా పడింది. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు కొనసాగుతాయని, వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకుండా రోడ్డు భద్రతకు సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

# భూపాలపల్లి నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

భూపాలపల్లి అక్టోబర్ 03 (విజన్ ఆంధ్ర ) భూపాలపల్లి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో,భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో, టాస్క్ సంయుక్త సహకారంతోబి మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను టాస్క్ సీఈఓ లతో కలిసి ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి బిముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరు కానున్నారు.

తేదీ: అక్టోబర్ 9, 2026బివేదిక: పుష్ప గ్రాండ్, భూపాలపల్లి జాబ్ మేళా ప్రత్యేకతలు: – అర్హత కలిగిన అభ్యర్థులకు మేళా ప్రాంగణంలోనే ప్రత్యక్ష ఇంటర్వ్యూలు

– ఎంపికైన అభ్యర్థులకు అక్కడికక్కడే నియామక పత్రాలు (ఆఫర్ లెటర్స్ )

– గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం ఉచిత రవాణా



మరియు భోజన సదుపాయం గతంలో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా వందలాది మంది యువతకు ఉద్యోగావకాశాలు లభించగా, అదే స్ఫూర్తితో ఈసారి మరింత విస్తృత స్థాయిలో ఈ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్ల సేవలు అభినందనీయం.

## చిన్నారుల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ అవసరం..

## చందుపట్ల కీర్తి రెడ్డి...

భూపాలపల్లి రేగొండ అక్టోబర్ 3 (విజన్ ఆంధ్ర ) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవ సంకల్ప్ అభియాన్లో భాగంగా శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రూపురెడ్డిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ 1, 2 కేంద్రాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి పాపన్న హాజరయ్యారు.

ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యం, ప్రాథమిక విద్య, పోషకాహారం కోసం నిరంతరం సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయా కార్యకర్తలను చందుపట్ల కీర్తి రెడ్డి



శాలువాలతో సన్మానించి అభినందించారు.

ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బంది చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్య విషయంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. సమాజంలో ఆరోగ్యకరమైన తరాన్ని తీర్చిదిద్దడంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయా కార్యకర్తల సేవలు ఎంతో ముఖ్యమైనవని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి, పోషకాహార కార్యక్రమాలకు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కీర్తి రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

చిన్నారులకు సరైన పోషకాహారం అందించడం, గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని ఆమె అన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా ఆమె అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, మహిళా మోర్చా జిల్లా ఇంచార్జ్ ఉషారాణి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పద్మ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ గాలిఫ్, గ్రామ సర్పంచ్ మడతనపల్లి కుమారస్వామి, నాయకులు ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బండారి రవి, మండల ఉపాధ్యక్షులు సర్వ్ కుమారస్వామి, బూత్ అధ్యక్షులు, వార్డు నెంబర్ 6 బుద్ధి రెడ్డి గోవర్ధన్ రెడ్డి,ఉప సర్పంచ్ మేడిపల్లి లక్ష్మీ అశోక్, వార్డు సభ్యులు పంచగిరి కిషన్, పిట్ట ఐలయ్య,రాగుల మహేందర్,చింతల బుచ్చిరెడ్డి, మై భారత్ జిల్లా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'గురుదక్షిణ'.. గురువుల ఘనతకు అక్షర రూపం!




➜60 మంది కవుల కవితలతో సంకలనం.. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు ఏనుగు నరసింహారెడ్డి అభినందనలు

➜ విద్యార్థుల ప్రతిభకు 'గురుదక్షిణ' నిదర్శనం.. మరిన్ని ఉత్తమ రచనలు రావాలని ఆకాంక్ష

➜రచనలతో సామాజిక చైతన్యం తీసుకురావాలి.. సంపాదకులకు సూచన

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3 (విజన్ ఆంధ్ర): సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జర్నలిజం విద్యార్థులు సంపాదకులుగా వ్యవహరించి రూపొందించిన 'గురుదక్షిణ' కవితా సంకలనానికి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు, ఐఏఎస్ అధికారి ఏనుగు నరసింహారెడ్డి అభినందనలు తెలిపారు. అంజిబాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రచురితమైన ఈ సంకలనం గురువుల ఔన్నత్యాన్ని చాటేలా ఉందని ప్రశంసించారు. విద్యార్థి దశలోనే సంపాదకులుగా బాధ్యతలు చేపట్టి కవితా సంకలనాన్ని రూపొందించడం గొప్ప విషయమని నరసింహారెడ్డి పేర్కొన్నారు. కవితా రచనలకే పరిమితం కాకుండా సమాజాన్ని మేలుకొలిపే, ప్రజల్లో చైతన్యం కలిగించేలా మరిన్ని రచనలు చేయాలని సంపాదకులు లిలికొండూరి కోటిబాబు, ఎస్. కళ్యాణ్‌దాస్, నాగుల ఆంజనేయులు (అంజిబాబు)లకు సూచించారు.

60 మంది కవుల కవితలతో..

తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 60 మంది కవులు గురువుల ఔన్నత్యాన్ని, గురుశిష్య సంబంధంలోని గొప్పతనాన్ని ప్రతిబింబించేలా కవితలు రాయడం అభినందనీయమని ఆయన అన్నారు. విద్యార్థులు తమలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వివిధ రంగాల్లో రాణించాలని సూచించారు. ప్రతి వ్యక్తిలోనూ కళలు, ప్రతిభ దాగి ఉంటాయని, వాటిని వెలికితీసి వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు సమాజానికి ఉపయోగపడేలా రచనలు చేయాల్సిన అవసరం ఉందని నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదర్శవంతమైన రచనలు లక్షలాది మందిని ఆలోచింపజేసేలా, చైతన్యపరిచేలా ప్రభావం చూపుతాయని అన్నారు. ఇలాంటి ఉత్సాహవంతులు, ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ రచనలు రావాలని ఆకాంక్షించారు.

సంచాలకుడికి 'గురుదక్షిణ' అందజేత

హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ప్రాంగణంలోని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుల కార్యాలయంలో ఏనుగు నరసింహారెడ్డిని 'గురుదక్షిణ' కవితా సంకలన సంపాదకులు కొండూరి కోటిబాబు, ఎస్. కళ్యాణ్‌దాస్, అంజిబాబు ఫౌండేషన్ ప్రతినిధి నాగుల ఆంజనేయులు (అంజిబాబు) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 'గురుదక్షిణ' పుస్తకాన్ని ఆయనకు అందజేశారు. కవితా సంకలనానికి ముందుమాట రాసినందుకు నరసింహారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పోతారం(జె)కాంగ్రెస్ అధ్యక్షుడిగా లింగాల స్వామి




హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 3 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పోతారం(జే)కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని కాంగ్రెస్ పార్టీ అక్కన్నపేట మండల అధ్యక్షుడు బుర్ర ప్రభాకర్‌గౌడ్, గ్రామ సర్పంచ్ వాసాల తిరుపతి ఆధ్వర్యంలో శనివారం ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడిగా లింగాల స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బోడ రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా షేక్ జైనుద్దీన్, కార్యదర్శులుగా ధర్నా శ్రీనివాస్, సూరికొంటి కృష్ణారెడ్డి, కోశాధికారిగా వనం సంపత్, బీసీ సెల్ బంక మల్లయ్య, మైనార్టీ సెల్ ఎండి ఆజిమియా, ఎస్సీ సెల్ లింగాల ప్రసాద్, కిసాన్ సెల్ తరాల బాబు, మహిళా మెంబెర్ గా సయ్యద్ సభినాభి, కార్యవర్గ సభ్యులుగా వాసాల లింగయ్య, సోషల్ మీడియా బండి రాజశేఖర్ లను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం

మక్తల్, మండలం,అక్టోబర్ 3 (విజన్ ఆంధ్ర) : నారాయణ పేట జిల్లా, మక్తల్ పట్టణం లో ఉచిత కంటి పరిక్ష శిబిరం లయన్ అనుగొండ శ్రీనివాసులు డిస్ట్రిక్ విజన్ ఛైర్మెన్ ఆధ్వర్యంలో రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆస్పత్రి ఎనుగొండ మహబూబ్నగర్ వారి సహకారంతో ఉచిత కంటి శస్త్ర చికిత్స పరీక్ష శిబిరం నిర్వహించడం జరిగినది. ఇట్టి శిబిరంలో శ్రీమతి జ్యోతి 120 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో మందికి ఉచిత కంటి ఆపరేషన్ కొరకు మహబూబ్నగర్ రామిరెడ్డి లైన్స్ కంటి ఆసుపత్రికి ఉచిత బస్సులో పంపడం జరిగింది.వారికి ఉచిత భోజన వసతి సదుపాయాలతో ఆపరేషన్ చేసి ఉచితంగా బస్సులో అక్టోబర్ 4వ తేదీ నాడు మక్తల్ కు తిరిగి పంపడం జరుగుతుందని లైన్ సభ్యులు తెలిపారు.కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు టి. నాగరాజు, కార్యదర్శి ఎస్ రమేష్ రావు, కోశాధికారి బి అంబాదాసు రావు, లైన్ సభ్యులు డాక్టర్ శ్రీరామ్ డిస్ట్రిక్ట్ ఇన్నర్ క్యాబినెట్ మెంబర్ సత్య ఆంజనేయులు,డి. వి చారి,కె. పాపిరెడ్డి , కట్ట వెంకటేష్, రవికుమార్ గౌడ్,వాదిరాజ్ రమేష్,అంజన్ ప్రసాద్ పాల్గొనడం జరిగినది.

## చెట్ల నర్సంపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడిగా కనకరాజు

దౌల్తాబాద్,అక్టోబర్ 3(విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కమిటీల బలోపేతంలో భాగంగా దౌల్తాబాద్ మండలంలోని చెట్ల నర్సంపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా పసుల కనకరాజు, ఉపాధ్యక్షుడిగా వేమ రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు పసుల కనకరాజు, ఉపాధ్యక్షుడు వేమ రవీందర్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో పార్టీని బలోపేతం చేసేందుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం



కనకయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి, ఆత్మ కమిటీ డైరెక్టర్ సూరంపల్లి ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అన్నారెడ్డిగారి సంపత్‌రెడ్డి, పడాల మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి దుబాషి భాస్కర్, సీనియర్ నాయకులు నర్సింలు, కనకరాజు, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ కమిటీల నియామకం

దౌల్తాబాద్, అక్టోబర్ 3(విజన్ ఆంధ్ర): మండలంలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ కమిటీల నియామకాలు చేపడుతున్నట్లు మండల అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో శనివారం పలు గ్రామాల్లో కమిటీలను ఎంపిక చేశారు. తీర్మలాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శివంది నాగరాజు, ఉపాధ్యక్షుడిగా నల్ల మల్లేశం ఎన్నికయ్యారు. చెట్ల నర్సంపల్లి గ్రామ అధ్యక్షుడిగా పసుల కనకరాజు, ఉపాధ్యక్షుడిగా వేమ రవీందర్ ఎంపికయ్యారు. ఇందుప్రియాల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా దేవిడ్, ఉపాధ్యక్షుడిగా నర్సింహారెడ్డి ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నూతన కమిటీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరేలా ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన గ్రామ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకం ఉం



చి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, సీనియర్ నాయకుడు కర్నాల శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి, తీర్మలాపూర్ సర్పంచ్ బందారు లాలూ,ఆత్మ కమిటీ డైరెక్టర్ సూరంపల్లి ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అన్నారెడ్డిగారి సంపత్ రెడ్డి, పడాల మల్లేశం, దుబాషి భాస్కర్, పసి నర్సింలుతో పాటు సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుండీ షేకుగూడ గ్రామ సమస్యలు పరిష్కరించాలి



## రైతులకు 12 గంటల కరెంటు కూడా ఇవ్వట్లేదు

### – మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 03 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కనీసం 12 గంటల విద్యుత్‌ను కూడా నిరంతరాయంగా అందించలేకపోతోందని, కరెంటు కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ మంత్రి జోగు రామన్న ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన జిల్లా విద్యుత్ శాఖ అధికారి జాదవ్ సుభాష్‌కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందించిందని గుర్తుచేశారు. ప్రస్తుతం విద్యుత్ కోతల కారణంగా సాగునీరు అందక పంటలు దెబ్బతింటున్నాయని మండిపడ్డారు. జైనథ్‌లో 33 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు రైతులు 5 ఎకరాల భూమి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. రైతులకిచ్చే విద్యుత్ సరఫరాను మెరుగుపరచకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వెనగంటి ప్రకాష్, గంద్రత్ రమేష్, సేవ్వా జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

### - సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనల మల్లేశ్ డిమాండ్

### - కుర్సెంగా ఆతుబాయి శ్రీరాంలకు ప్రభుత్వం వెంటనే పెన్షన్ మంజూరు చేయాలి

గాదిగూడ, సెప్టెంబర్ 03(విజన్ ఆంధ్ర ):మండలంలోని కుండీ షేకుగూడ గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం సీపీఎం పార్టీ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి దర్శనల మల్లేశ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిశీలించి,వాటిని వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుండీ షేకుగూడ గ్రామ పంచాయతీ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని,గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయాలని నూతన పాఠశాల భవనం నిర్మించాలని గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే కుండీ మారుతిగూడ పాఠశాలలో ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉండటంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంటనే అదనంగా ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కుర్సెంగ ఆతుబాయి,



శ్రీరామ్ ఇద్దరూ పుట్టుకతోనే దివ్యాంగులు కావడంతో వారికి ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని కోరారు. ఈ సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించి గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనల మల్లేశ్ డిమాండ్ చేశారు. లేని ఎడాలో జిల్లా కలెక్టర్ ఐటీడీఏ కార్యాలయాలకు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ వర్గ సభ్యులు సురేందర్ రెడ్డి,టీఏజీఎస్ గాదిగూడ మండల ప్రధాన కార్యదర్శి కుమ్రా భీమ్రావ్,ఉప సర్పంచ్,గ్రామ పటేల్ సిడాం దౌలత్ రావ్,పుస్నాక బాదిరావ్, ఆత్రం తెలంగ్ రావ్, కుర్సెంగ జైతు,పుస్నాక సీతారాం, గణపత్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సేవలు, అనుభవం సమాజానికి మార్గదర్శకం

### -ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 03 (విజన్ ఆంధ్ర): అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవార్డులు అందుకున్న ఆదిలాబాద్‌కు చెందిన సీనియర్ సిటిజన్లను ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఘనంగా సన్మానించారు. సమాజ అభివృద్ధిలో వయోవృద్ధుల అనుభవం, సేవలు ఎంతో విలువైనవని ఆయన అన్నారు. జీవితకాలంలో వారు అందించిన సేవలకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు అందించడం అభినందనీయమని కొనియాడారు. వయోవృద్ధుల సంక్షేమం, గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. వారి సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు ప్రత్యేక అభినందనలు తెలిపి, వారు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.



## ఆరవ వార్డులో సాయంత్రం ఏడు దాటిన వెలుగని స్ట్రీట్ లైట్లు

### పట్టించుకోని అధికారులు పాలకవర్గం



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 3 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఆరవ వార్డు లోని స్థానిక ఎల్లమ్మ బజార్ లో సాయంత్రం ఏడు గంటలు దాటిన వీధిలైట్లు వెలగడం లేదని వార్డు ప్రజలు ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం,పాలకవర్గం పట్టించుకోకపోవడంతో ఆరవ వార్డులో చీకట్లో మగ్గుతున్నామని,చుట్టూ విషపురుగులు సంచరిస్తున్నాయన్నారు. ఆరో వార్డులో మల్లెచెట్టు చౌరస్తా నుండి వివిధ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి, ప్రధానమైన ఎల్లమ్మ దేవాలయం కూడా ఉన్నదని ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రయాణం చేస్తుంటారని అనుకోని ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రమాదాలు జరగకముందే అధికారులు, పాలకవర్గం స్పందించి వార్డులో వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

## బీజేపీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శిగా దువ్వాసి రామస్వామి.



వెల్దండ, అక్టోబర్03 (విజన్ ఆంధ్ర). వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన దువ్వాసి రామస్వామి నాగర్ కర్నూల్ జిల్లా భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ బీజేపీ దళిత మోర్చ జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు బీజేపీ జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు,దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు గుమ్మకొండ భూషయ్య లకు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గజ్వేల్‌లో దుర్గమ్మ విగ్రహం ధ్వంసం

గజ్వేల్, 03 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాజిరెడ్డిపల్లి (3వ వార్డు) గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామంలోని శ్రీ దుర్గమ్మ ఆలయంలోని అమ్మవారి విగ్రహం నేలకూలి ధ్వంసమైంది. విగ్రహం పడిపోయిన తీరును బట్టి, చూస్తే గుర్తుతెలియని దుండగులు కావాలనే అమ్మవారి విగ్రహాన్ని పగలగొట్టినట్లు స్పష్టమవుతోంది. ఈ ఘటనతో రాజిరెడ్డిపల్లి గ్రామస్థులు, భక్తులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఆలయానికి భారీగా చేరుకున్న గ్రామస్థులు దుండగుల చర్యపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ, ఈ అపచారానికి ఒడిగట్టిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.



# గుడుంబా తరలిస్తున్న మహిళపై కేసు నమోదు

జన్నారం, అక్టోబర్ 03 (విజన్ ఆంధ్ర) : గుడుంబా తరలిస్తున్న మహిళను పట్టుకొని కేసు నమోదు చేస్తున్నట్లు శనివారం రోజున జన్నారం ఎస్ఐ గు గ్రం ఉదయ్ కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ గాంధీనగర్ బోర్డు వద్ద వాహ నాలు తనిఖీలు చేస్తుండగా ఒక ఆటోను ఆపి త నిఖీ చేయడంతో అందులోని నుండి కవ్వాల్ గ్రా మానికి చెందిన పబ్బతి బుచ్చవ్వ అనే మహిళ ఒక నలుపు రంగు బ్యాగులతో ఆటో దిగి పారిపోవ డానికి ప్రయత్నం చేయగా ఆమెను పట్టుకొని ఆమె వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేస్తే నాలుగు 2 లీటర్ల బాటిల్లో సుమారు 8 లీటర్ల గుడుంబ దొరికిందని తెలిపారు. ఇట్టి గుడుంబాను ఆమె గుర్తు తెలియ ని వ్యక్తుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి మండల చుట్టూ పక్కల గ్రామాల్లో ఎక్కువ ధరకు అమ్మడానికి వెళ్తుండగా ఆమెను పట్టుకొని గుడుం బాను స్వాధీనం చేసుకొని పబ్బతి బుచ్చవ్వ పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**-బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ కౌన్సిల్ సభ్యురాలు జయశ్రీ**



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 04: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ కౌన్సిల్ సభ్యురాలు జయశ్రీ తెలిపారు. సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ వివేకానంద నగర్ లోని మాధవరం కాలనీ లో నిర్వహించిన స్వచ్ భారత్ కార్యక్రమంలో జయశ్రీ పాల్గొని కూడళ్లలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. అనంతరం జయశ్రీ మాట్లాడుతూ నిత్యం ఇంట్లో పేరుకు పోయే చెత్తను రోజు ఇంటి ముందుకు వచ్చే సీఎంసి చెత్త రిక్షల్లో వేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

# భాగ్యరాధి డిగ్రీ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**-లక్ష్యసాధనతో పాటు సమాజ అభివృద్ధికి తోడ్పడాలి: ప్రొఫెసర్ డాక్టర్ పి. కృష్ణారెడ్డి**

**-నైపుణ్యాలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3 (విజన్ ఆంధ్ర): భాగ్యరాధి డిగ్రీ కళాశాలలో 2026 విద్యా సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థుల కోసం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ పి. కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. కళాశాల డైరెక్టర్లు కూచిపూడి రామకృష్ణ, నల్ల జై శంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ పి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. డిగ్రీ పట్టా పొందడం విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి మాత్రమేనని, అసలైన జీవిత ప్రయాణం ఇప్పుడే ప్రారంభమవుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దానిని సాధించే వరకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతో పాటు నైపుణ్యాలు, క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని పేర్కొన్నారు. వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనలో నేటి యువత, ముఖ్యంగా జెన్--జీ విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కేవలం ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా కాకుండా.. తమ జ్ఞానం, ప్రతిభను సమాజ శ్రేయస్సుకు వినియోగించాలని సూచించారు. బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. అపజయాలకు భయపడకుండా అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత లక్ష్యాల వైపు ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కళాశాల డైరెక్టర్ కూచిపూడి రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు తమ కెరీర్‌ను ప్రణాళికాబద్ధంగా నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవసరమైన నైపుణ్యాలు, పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ముఖ్యంగా సివిల్ సర్వీసెస్ పరీక్షల ప్రాధాన్యత, పరీక్షా విధానం, సన్నద్ధత, నిరంతర అధ్యయనం, సమయపాలన, క్రమశిక్షణ తదితర అంశాలను వివరించారు. జీవితంలో ఎంత ఉన్నత స్థానానికి చేరుకున్నా మానవీయ విలువలను మరచిపోకూడదని అన్నారు. కష్టపడే తత్వం, నిజాయితీ, అంకితభావంతో ముందుకు సాగితే నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించవచ్చని పలు ఉదాహరణలతో వివరించారు. డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థుల విజయానికి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం కీలకమని పేర్కొన్నారు. కమ్యూనికేషన్ నైపుణ్యాలతో పాటు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు."ఈ రోజు మీరు డిగ్రీ పట్టా అందుకుంటున్నారు. భవిష్యత్తులో ఇదే కళాశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై.. మీ విజయగాథను ఇతర విద్యార్థులతో పంచుకునే స్థాయికి ఎదగడం గొప్ప విజయంగా భావించాలి" అని విద్యార్థులకు సూచించారు. 2026లో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు, వారిని వివిధ రంగాల్లో ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు. ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ మాట్లాడుతూ.. కళాశాలలో పొందిన విద్య, విలువలు, క్రమశిక్షణను విద్యార్థులు జీవితాంతం కొనసాగించాలని సూచించారు. అనంతరం 2026 విద్యా సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాలలో తమ అనుభవాలను పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేషన్ డే వేడుకలను విజయవంతంగా నిర్వహించిన కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ముఖ్య అతిథులు అభినందించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందించే కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని కళాశాల యాజమాన్యం తెలిపింది. విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని నింపుతూ, ఉన్నత లక్ష్యాల సాధనకు స్ఫూర్తినిచ్చిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా ముగిశాయి.

# అంత్యక్రియలకు వెళ్తూ అనంత లోకాలకు

**- వికారాబాద్ బస్సు ప్రమాదంలో పటాన్ చెరు మండలానికి చెందిన నలుగురు మృతి.**

**- ఫిట్‌నెస్ నిబంధనలు, రవాణాశాఖ తనిఖీలపై విమర్శలు.**

**- క్యాసారం గ్రామంలో విషాద ఛాయలు.. ఘటన స్థలానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.**

**-ప్రమాదంపై మంత్రి దామోదర రాజనర్సింహ దిగ్భ్రాంతి.**

సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 3: బంధువుల అంత్యక్రియలకు వెళ్లేందుకు బయలుదేరిన వారు..తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వికారాబాద్ జిల్లా అనంతగిరి ఘాట్ రోడ్డులో జరిగిన ఘోర బస్సు ప్రమాదం పటాన్‌చెరు మండలం క్యాసారం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఒకే గ్రామానికి చెందిన నలుగురు మృతి చెందారు.

మృతులను ప్రమీల (52), యాదమ్మ (52), మాల పద్మ (50), పద్మమ్మ (55)గా గుర్తించారు. ఇస్నాపూర్‌లో ఆత్మహత్యకు పాల్పడిన వెల్డర్ నారాయణరెడ్డి (55) అంత్యక్రియలకు వెళ్ళడానికి బయలుదేరారు. బస్ లో సుమారు 50 మంది ఉన్నట్లు సాక్షులు తెలిపారు. ప్రైవేట్ బస్సులో అంత్యక్రియలకు బయలుదేరగా, వికారాబాద్ గుట్ట దిగుతున్న సమయంలో బస్సు బ్రేక్ ఫెయిల్ అయి అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో నలుగురు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

- ఫిట్‌నెస్ నిబంధనలు గాలికి, అధికారుల తనిఖీపై విమర్శలు.




బస్సు బ్రేకులు ఫెయిల్ కావడం వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అయితే ప్రయాణికులతో ఘాట్ రోడ్డులో వెళ్లే ప్రైవేట్ బస్సు ఫిట్‌నెస్, బ్రేకింగ్ వ్యవస్థ, టైర్లు, ఇతర భద్రతా ప్రమాణాలను అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాల్సి ఉంటుంది. బస్సు ఫిట్‌నెస్ సక్రమంగా ఉందా ,బ్రేక్ వ్యవస్థను తనిఖీ చేయకుండా బస్సు బయలు దేరడం,ఫిట్‌నెస్ గురించి తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

ప్రమాదం జరిగిన తర్వాత కారణాలను అన్వేషించడం కంటే.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఘాట్ రోడ్డులో ప్రయాణించే వాహనాల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తనిఖీల బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.

అనంతగిరి ఘాట్ రోడ్డులో ప్రమాదకర మలుపులు, ఎత్తుపల్లాలు ఉన్న నేపథ్యంలో అక్కడ బస్సులు నడిపే డ్రైవర్ల అనుభవం కూడా కీలకం. డ్రైవర్‌కు ఘాట్ రోడ్డులో వాహనం నడిపిన అనుభవం కూడా చర్చకు వస్తుంది. ప్రయాణానికి ముందు బస్సు బ్రేక్ వ్యవస్థను పూర్తిస్థాయిలో తనిఖీ చేశారా డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమయ్యాయా అన్న అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సి ఉంది. బస్సు యాజమాన్యం నుంచి రవాణాశాఖ అధికారుల తనిఖీల వరకు ప్రతి అంశాన్ని పరిశీలించాలని పలువురు కోరుతున్నారు.

- బాధిత కుటుంబాలకు అండగా పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.

ప్రమాద సమాచారం అందిన వెంటనే పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి వికారాబాద్‌కు చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈషా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్యాసారం గ్రామస్థులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.క్షతగాత్రుల చికిత్స కోసం ఆసుపత్రి యాజమాన్యానికి రూ.2 లక్షలు చెల్లించిన ఎమ్మెల్యే, అవసరమైన వైద్య ఖర్చులను భరిస్తానని బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు, క్షతగాత్రులకు రూ.10 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

- ప్రమాదంపై మంత్రి దామోదర దిగ్భ్రాంతి.

వికారాబాద్ అనంతగిరి బస్సు ప్రమాదంపై మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపి, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.